RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 50 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 13 మంగళవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## రిటైరవుతున్న విరాట్ కోహ్లీ తన తదుపరి ప్రయాణంలో మరెన్నో విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం



హైదరాబాద్ / నగరనిజం : టెస్ట్ క్రికెట్ నుంచి రిటైరవుతున్న విరాట్ కోహ్లీ తన తదుపరి ప్రయాణంలో మరెన్నో విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పేరు విరాట్ కోహ్లీ అని, టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యద్భుతమైన అధ్యాయాన్ని కొనసాగించారని అభినందించారు. ఎన్నో సరికొత్త రికార్డులు నెలకొల్పిన కోహ్లీ తన క్రికెట్ కెరీర్‌లో అత్యంత క్రమశిక్షణ, నిబద్ధత గల ఆటగాడిగా నిలిచారని ముఖ్యమంత్రి గారు ప్రశంసించారు. కోహ్లీ ఎంతోమంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు.

## సిరి స్వగృహ ఫుడ్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి



మేడిపల్లి,మే12(నగరనిజం): బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి బీమ్ రెడ్డి నగర్ లో నూతనముగా ఏర్పాటు చేయబడిన సిరి స్వగృహ ఫుడ్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగాబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాప్ యజమాని శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పన్నాల బుచ్చి రెడ్డి, వెస్ట్ బీమ్ రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ రవి ప్రసాద్, సెక్రెటరీ నిరంజన్ రెడ్డి, లక్ష్మయ్య గౌడ్, శివశంకర్, రమేష్ బాబు, ఉపేందర్, వీరస్వామి, రఘురాం, శ్రీనాథ్, మహిళలు లత, హేమలత, మౌలిక పాల్గొన్నారు.

## నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి






హైదరాబాద్ / నగరనిజం : ఆర్థిక వృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతో పాటే సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని సమతుల్యం చేసుకుంటూ సమగ్రమైన సమ్మిళితమైన అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. “తెలంగాణ రైజింగ్” అనే ఆలోచనలో ఈ దార్శనికత ఇమిడి ఉందని అన్నారు. నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన ఫెసిలిటీ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, హైదరాబాద్‌ను ప్రపంచంలోని అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రణాళికలను ఈ వేదికగా వివరించారు. అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దడంలో, తెలంగాణ అభివృద్ధిని ప్రపంచం ముందు చాటడానికి ప్రతి ఒక్కరి సహకారం కావాలని, హైదరాబాద్ బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని కోరారు. “హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల హబ్ గా మారింది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్, %ూ×% –రెడీ డేటా సెంటర్లలో ప్రముఖంగా నిలుస్తోంది. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి గ్లోబల్ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించాయి. హైదరాబాద్ అంతర్జాతీయ ప్రాముఖ్యత పెరిగింది. ప్రస్తుతం మిస్ వరల్డ్ పోటీలకు ఈ నగరం ఆతిథ్యమిస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ ఈవెంట్లు హైదరాబాద్‌లో నిర్వహిస్తాం. తెలంగాణ అనేక కీలక రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం పోలీసింగ్ లో గానీ, చట్టాలను సరిగా అమలు చేయడంలోగానీ, ద్రవ్యోల్బణ నియంత్రణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పన, పన్నుల వసూళ్లలో తెలంగాణ అగ్రగామిగా ఉంది. స్వయం సహాయ సంఘాల ద్వారా 66 లక్షల మందికి పైగా మహిళలకు సాధికారత కల్పిస్తూ, దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఫండింగ్ మరియు మెంటరింగ్ కార్యక్రమాన్ని తెలంగాణ అమలు చేస్తోంది. రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా వేలాది యువతకు వ్యాపార, స్వయం ఉపాధి రంగాల్లో మద్దతు అందిస్తున్నాం. అలాగే, సమానత్వం దిశగా కీలక అడుగు వేసిన తెలంగాణ, ట్రాన్స్‌జెండర్ వాలంటీర్లను హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ బృందంలో చేర్చిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. తెలంగాణలో మౌలిక సదుపాయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం డ్రైపోర్టును ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని సముద్రతీర పోర్టుకు అనుసంధానం చేయనున్నాం. భారతదేశంలోనే అత్యంత శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ సమీపంలో ‘ఫ్యూచర్ సిటీ’ నిర్మాణాన్ని చేపట్టాం. ఇందులో ప్రత్యేకంగా ‘ఏఐ సిటీ’ కూడా ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించడం వంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నాం. 2023 డిసెంబర్ నుండి ఇప్పటివరకు తెలంగాణ 3 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, దాదాపు 1 లక్షకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించాం. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశం, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ వంటి దేశాల్లో పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశాల ద్వారా పెట్టుబడుల ఆకర్షణలో భారతదేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ నిలిచింది. దావోస్ సమావేశంలోనే 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు లభించాయి.” అని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , సోనాటా సాఫ్ట్‌వేర్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సమీర్ ధీర్ తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## జాటోత్ రాణా నాయక్ విగ్రహ ఆవిష్కరణ



బడంగ్పేట్ మే 12 (నగరనిజం)మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనం చెరువు మినీ ట్యాంక్ బండ్ పైన తెలంగాణ గిరిజన లంబాడి ఉద్యమ నాయకుడు, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించిన యజ్ఞం యుద్ధ నిపుణుడు శ్రీ జోటాతూ రాణా నాయక్ గారి విగ్రహాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు.వీరు భూమి కోసం, భుక్తి కోసం, ముక్తి కోసం పోరాడిన ధైర్యవంతుడు. గుండాలను, నిజాం రజాకర్లను ధైర్యంగా ఎదిరించి, ధర్మపూర్ తండా పోరుగడ్డను దాస్య శృంఖలాల నుండి విముక్తి చేసిన అమరుడిగా లంబాడీ సమాజానికి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్, డిఐసిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, తీగల విక్రం రెడ్డి శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, కొలను శంకర్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, భూపేష్ గౌడ్, మదారి రమేష్ ,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విజయలక్ష్మి, సునీత బాలరాజ్ మరియు గిరిజన లంబాడి సోదరులు భారీగా పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో పాకిస్తాన్ ప్రేమికులు

- దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన యువకుడు
- శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్లపై అంటించిన పాకిస్తాన్ జాతీయ పతాకాలను తొలగించిన యువకులు
- యువకులను పట్టుకొని నిలదీసి పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానికులు
- పాకిస్తాన్ పై దాగుడుమూతలాడుతున్న పలువురు ప్రేమికులు
- పాకిస్తాన్ ప్రేమికులపై శంషాబాద్ రూరల్,ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానికులు
- దేశానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టిన యువకుడి పై కేసు నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు











రాజేంద్రనగర్, మే 12(నగరనిజం ప్రతినిధి):భారత్ – పాకిస్తాన్ దయాది దేశాల మధ్యన ఒకవైపు యుద్ధం కొనసాగుతుంటే జన్మభూమిలో ఇంటి దొంగలు పెరిగిపోతున్నారా....? మన దేశంలో కూడా దాయాది దేశం పాకిస్తాన్ మద్దతుదారులు సందు సందులో నక్కి ఉన్నారా....? అంటే అవుననే సమాధానం వస్తోంది...! మన వీర జవానులు దేశం కోసం ఒకవైపు బార్డర్ లో ఎండకు ఎండుతూ... వర్షానికి తడుస్తూ దాయాది దేశంతో ప్రాణాలొడ్డి పోరాడుతుంటే మనదేశంలో ఇంటి దొంగలు బరితెగిస్తున్నారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన చందంగా ఇక్కడ తిండి తింటూ శత్రుదేశం పాట పాడుతున్న వారి సంఖ్య రోజురోజుకు అధికమవుతోంది. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ తో పాటు మండలం లోని పలు గ్రామాల్లో ఇటీవల కాలంలో వరుసగా చోటు చేసుకుంటున్న ఘటనలు ఇందుకు నిలువుటద్దంగా నిలుస్తున్నాయి. భారత్ పాకిస్తాన్ దేశాల మధ్యన యుద్ధం కొనసాగుతున్న తరుణంలో యావత్ భారతీయులంతా ఏకమై వందేమాతరం.... భారత్ మాతాకీ జై... జై జవాన్... జై కిసాన్ అంటూ నినదిస్తున్నారు. ప్రపంచ దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న భారతదేశానికి మద్దతు పలుకుతున్న తరుణంలోదాయాది దేశం పాకిస్తాన్ లో సైతం అక్కడి జనం పాకిస్తాన్ పాలకుల తీరును ఎండగడుతున్నారు. ఏడాదికి నాలుగు నెలల పాటు పర్యాటక రంగంపై ఆధారపడి జీవిస్తున్న కశ్మీరీలు సైతం నవీన భారతానికి జై కొడుతున్నారు. ఈ తరుణంలో కాశ్మీర్ లోని పెహల్గావ్ లో ఉగ్రవాదుల ఘాతుక చర్య అనంతరం భారత్ – పాకిస్తాన్ దేశాల మధ్యన పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి ఏకంగా యుద్ధానికి దారి తీయడంతో దేశ ప్రజలంతా వీర జవానులకు మద్దతు పలుకుతూ విజయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికగా ఎవరైనా పోస్టులు పెడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.అలాంటి విపత్కర పరిస్థితుల్లో పుండు మీద కారం చల్లిన చందంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన ఓ యువకుడు పాకిస్తాన్ కు మద్దతుగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టడం శంషాబాద్ లో అగ్గిని రాజేసింది. పాకిస్తాన్ సైన్యానికి మద్దతుగా పోస్ట్ పెట్టడం పట్ల పార్టీలకు అతీతంగా శంషాబాద్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అందరూ శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని దేశానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టిన యువకుడి పై కేసు నమోదు చేయాలని పట్టుబట్టారు. దీంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయక తప్పలేదు.

### ● శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బరితెగించిన పాక్ అభిమానులు.....

ఇదిలా ఉండగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పలువురు పాకిస్తాన్ ప్రేమికులు వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. భారత్ – పాకిస్తాన్ దేశాల మధ్యన యుద్ధం మొదలుకాగానే దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇక్కడి ప్రజలు పాకిస్థాన్ కు వ్యతిరేకంగా గొంతెత్తుతున్నారు. ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో పాకిస్తాన్ జాతీయ పతాకాన్ని రోడ్లపై అంటించి తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో శంషాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానికులు యుద్ధం మొదలైన నేపథ్యంలో రోడ్లపై పాకిస్తాన్ జాతీయ పతాకాలను అంటించారు. అయితే శంషాబాద్ కు చెందిన ఇద్దరు యువకులు బైక్ పై వచ్చి అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్లపై అంటించిన పాకిస్తాన్ జాతీయ పతాకాలను తొలగించడం అందరినీ విస్మయానికి గురిచేసింది. ఇది గమనించిన స్థానికులు కొందరు యువకులను అడ్డుకొని నిలదీశారు. రోడ్లపై అంటించిన పాకిస్తాన్ పతాకాన్ని ఎందుకు తొలగిస్తున్నారు.... మీకు పాకిస్తాన్ తో సంబంధం ఏమిటి..... ఇక్కడ తిండి తింటూ అక్కడి పాట ఎందుకు పాడుతున్నారు అంటూ ఆ యువకులను పట్టుకొని నిలదీశారు. దీంతో ఒక్కొక్కరుగా అందరూ అక్కడికి చేరుకోవడంతో ఆ యువకులు అక్కడి నుండి పలాయనం చిత్తగించారు. సో.... మొత్తం మీద ఇక్కడ తిండి తింటూ పాకిస్తాన్ పాట పాడుతున్న ఇలాంటి వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శత్రు దేశం పై వీరోచితంగా పోరాటం చేస్తున్న భారత సైనికుల కోసం ప్రత్యేక పూజలు

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు: జెకె శైలజ హరినాథ్.బిజెపి నాయకులు



మేడ్చల్ మే 12 (నగర నిజం) ఆదివారం రోజు ఉదయం మేడ్చల్ పట్టణములో బీజేపీ జిల్లా అధిష్ఠానం పిలుపు మేరకు మున్సిపల్ అధ్యక్షురాలు జెకె శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని అత్యంత ప్రఖ్యాతిగాంచిన శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజ కార్యక్రమం అనంతరం జెకె శైలజ హరినాథ్ మాట్లాడుతూ.పహల్గాంలో టూరిస్టులపై దాడి చేసి 26 మంది ఉగ్రవాదుల ను భారత సైనిక దళం అంతం వధించిన విషయం యావత్ భారతదేశానికి తెలిసిన విషయమని భారత్ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వములో ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి తీవ్రంగా నాశనము చేశారని పాకిస్తానీయుల సైన్యం చేసే దాడులను తిపికొడుతూ విజయవంతంగా దేశాన్ని కాపాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ముందుకు వెళుతున్నదని.. అందుకు గాను భారత సైన్యం క్షేమాన్ని కోరుతూ మేడ్చల్ బీజేపీ నాయకులు ప్రత్యేక పూజాలు చేపట్టినట్లుగా తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్,మండలఅధ్యక్షులు శ్రీశైలం యాదవ్,జాకట ప్రేమ్ దాస్, లవంగ శ్రీకాంత్, రాగం అర్జున్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు ధాత్రిక లక్ష్మణ్, మహేష్, జాకట బాబు రాజు, మామిడ్ల నర్సింగ్ రావు, పుష్ప మల్లారెడ్డి,సాకారబోయిన వెంకటేష్, మామిడ్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 17 ఏండ్ల కలయిక... అవదుల్లేని ఆనందం

- ఆప్యాయ పలకరింపులు... ఆత్మీయ కరచాలనాలు
- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : ఆప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు... భావోద్వేగ సన్నివేశాలు వెరసి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికయింది. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 2007 - 08 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఒకేచోటుకు చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు 17 సంవత్సరాల తరువాత కలుసుకొని చాలా ఉత్సహంగా గడిపారు. గతాన్ని నెమరేసుకొని ఆనందంగా గడిపారు. ఒకరితో ఒకరు గతాన్ని పంచుకున్నారు. ముందుగా భారత్ - పాక్ యుద్ధంలో మరణించిన వీర జవాన్లకు, నాటి ఉపాధ్యాయురాలు వసంత, తోటి స్నేహితులకి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు హాజరై మాట్లాడారు... విద్యార్థులంతా ఒక్కొక్కరూ ఒక్కో రంగంలో సెటిల్ అవ్వడం, స్థిరపడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అప్పటి క్రమశిక్షణ నేడు విద్యార్థుల జీవితంలో స్థిరపడటానికి ఉపయోగపడిందని గుర్తు చేశారు. అన్నింటికీ మించిన బంధం స్నేహబంధం ఒక్కటేనని, కులమతాలకు అతీతంగా ఉంటూ అందరూ కలిసి మెలిసి ఉండాలని చెప్పారు. ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవాలని కోరారు. విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సమస్యలు, విద్యా వ్యవస్థ మెరుగుపడడానికి గవర్నమెంట్ స్కూల్ పునర్జీవన కోసం అందరూ కలసి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల కృషి, వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువద్దన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా తోటి స్నేహితులకు అండగా నిలబడాలనే నిర్ణయం తీసుకున్నారు. 17 సంవత్సరాల తర్వాత ఒకేచోట చేరడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అనంతరం అలనాటి గురువులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "సర్వ కళాకారుల సంక్షేమ వేదిక "లో సత్తా చాటిన వీఎస్ డాన్స్ అకాడమీ కళాకారులు





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 12:వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం వీఎస్ డాన్స్ అకాడమీ కళాకారులు శనివారం రోజు రవీంద్ర భారతి లో "సర్వ కళాకారుల వేదిక" వారు నిర్వహించిన "వందే జనని భారతి - సంగీత నృత్య నీరాజనం" కార్యక్రమంలో పాల్గొన్నారు. వీఎస్ డాన్స్ అకాడమీ చెందిన నృత్య కళాకారులు వెంకటేష్ మాస్టర్ శిక్షణలో "ఓ సైనిక" అనే పాత్ర ద్వారా ఆర్మీ పరక్రమానికి నివాళిగా అద్భుత ప్రదర్శనను అందించి పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. నిర్వాహకులు డాక్టర్ కె.వి రమణ, పారిపల్లి కొండలరావు, లంక లక్ష్మీనారాయణ, సరోజ్ బాలా, బింగి నరేందర్, ఎన్ భూషణరావు, గారే మల్లికార్జునరావు తదితరులు వీఎస్ డాన్స్ అకాడమీ కళాకారులని ప్రశంసిస్తూ వారికి జ్ఞాపికలు అందించారు.






# ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : చైర్మన్



ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ చైర్మన్ బందే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో నూతనంగా చేపడుతున్న శ్రీ సత్యనారాయణ స్వామి స్లాబ్ పనులను అర్చకులు రామాచారి, చైర్మన్ మహేందర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి, గ్రామస్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనకు ఆలయాలు దోహదపడతాయన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని పేర్కొన్నారు. శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. గ్రామస్థులు కూడా దేవాలయ నిర్మాణానికి ముందుకు రావాలని కోరారు. శ్రీ సత్యనారాయణ స్వామి దయతో గ్రామానికి ఆధ్యాత్మికత రావాలని కోరారు. అనంతరం స్లాబ్ దాత కుమారరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దండే నర్సింహ, దేవాలయ కమిటీ సభ్యులు జంగిలి రమేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలపై యువత ఆసక్తిని పెంచుకోవాలి

- ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలి
- క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం
- పీఆర్టీయూ మ్యాగ్జిన్ సబ్ ఎడిటర్ జగన్మోహన్
- నంచర్ల శ్రీనివాస్ బాబు జ్ఞాపకార్థంగా క్రికెట్ ప్రారంభం



ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : క్రీడలపై యువత ఆసక్తిని పెంచుకోవాలని పీఆర్టీయూ మ్యాగ్జిన్ సబ్ ఎడిటర్ దినపత్రిక బెల్లి జగన్ మోహన్ అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో నంచర్ల శ్రీనివాస్ బాబు జ్ఞాపకార్థంగా, ఆర్గనైజర్లు మారగోని సుధాకర్, పెండ్యాల శ్రీనివాస్, పొగాకు రమేష్, సూరం పురుషోత్తం రెడ్డి, సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ గ్రామస్థాయిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఆరోగ్యకరంగా జీవించాలని కోరారు. యువకులు, విద్యార్థులు చెడు వ్యసరాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తేదీ 11 నుండి 27 వరకు 8 జట్లతో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ అతిథులుగా హాజరైన వారికి శాలువతో ఆర్గనైజర్లు సన్మానించారు. క్రీడాకారులకు టీ షర్ట్స్, టోపీలు పంపిణీ చేశారు. ఎండలు తీవ్రంగా ఉండటం వలన ఉదయం 6:30 నుండి 11 గంటల వరకు టీం జట్లకు టోర్నమెంట్ ఆడిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సమయాన్ని దృష్టిలో పెట్టుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్థాయి పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు తిరుమలేష్, కార్యదర్శి యాదగిరి, పీఎసీఎస్ మాజీ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, నంచర్ల రమేష్ బాబు, హరి ప్రసాద్, జనార్దన్ రెడ్డి, వేణు, హనుమంతరావు, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ జాంగిర్, దేశిడి రమేష్, మహమ్మద్ జావిద్, కాకులారం గణేష్, నవీన్, నేర్లకంటి నరేష్, మహేష్, వెంకటేష్, యాదగిరి, సురేష్, పీఈటీ మహమ్మద్ సాబేరు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కార్మిక శాఖలో నిధులపై విచారణ కమిటీ వేయాలి
- వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఘ్నేష్
- దేశవ్యాప్త సమ్మెకు వడ్డెర వృత్తిదారుల సంఘం పూర్తి మద్దతు



ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : వడ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్ డిమాండ్ చేశారు. తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం దేరంగుల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్నికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై మాట్లాడుతూ... ఈ నేల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు తమ సంఘం మద్దత్తు ఇస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారులు అనేక సమస్యలు ఏదుర్కోన్నారని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు ఏలాంటి రక్షణ లేదని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వడ్డెర వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చరిత్ర సాక్షి వడ్డెర వృత్తిదారులని అన్నారు. వడ్డెర వృత్తిదారులు శ్రమ ఫలితమే నేడు దేవాలయ కట్టాడాలు, ప్రాజెక్టు నిర్మాణం కానీ, కోట గోడలు, చెరువులు, కుంటలు నిర్మాణాలు, భవనాలు, రోడ్డు నిర్మాణాలలో వడ్డెర్ల కృషి ఎంతో ఉందని అన్నారు. క్వారీలపై, గట్టలపై పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులు అనేక మంది పని చేస్తున్న సందర్భంగా కాలు, చేతులు విరిగి వికాలాంగులుగా మారూతున్నారని అన్నారు. తమ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కావున వడ్డెర వృత్తిదారులు చనిపోతే రూ.25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని, అంగవైకల్యం చెందిన వారికి రూ. 15 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులకు ఆధునిక యాంత్రాలు ఇవ్వాలని అన్నారు. ఆధునిక ప్రపంచంలో ఆధునిక యంత్రాలతో ఎలా పని చేయాలి అనే దానిపై శిక్షణ ఇవ్వాలని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు రుణాలు ఇవ్వాలని కోరారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారికి వడ్డెర వృత్తిదారులకు జీవిత భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు, బోదాసు వెంకటేష్, నర్ర పాండు, కుంచం శంకర్, నాయకులు గండికోట సత్యం, గండికోట కృష్ణ, వరికుప్పల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం





ఖమ్మం: మే 12, ( నగర నిజం ప్రతినిధి):ఖమ్మం నగరంలో ఆదివారం ఖానాపురం హవేలీ ప్రశాంతి నగర్ లో తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ప్రారంభించి కొలిపాక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని మాట్లాడారు . ఉద్యమకారులు ఎవ్వరు ఐధైర్యపడొద్దు . కేసీఆర్ చెప్పిన మోసపూరిత మాటల వల్లే ఈ రోజు ప్రతిపక్షం లో ఉండటానికి కారణం . ఖమ్మం జిల్లా లో క్రియాశీలక పాత్ర పోషించడమే మన పార్టీ ముందు ఉన్న లక్ష్యం అని కోదండరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు . విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న నాయకులకు ఎప్పుడు ప్రాధన్యత ఉంటుందన్నారు . కొట్లాడి తెలంగాణ తెచ్చిన దాంట్లో మనం ముందు వరసలో ఉన్నాం అని ఇపుడు చివరి వరుసలోకి నెట్టివేయబడ్డడానికి కారణం గతపాలకుల కుటీలత్వమే కారణం అన్నారు . జై తెలంగాణ అంటే ఆనాడు నవ్విన వాళ్ళు ఉన్నారనికొందరు ఆంధ్ర నాయకులు హేళన చేసి అవమానిస్తే రక్తం సల సల మసీలేదని గుర్తుచేశారు . ఎంత అవమానించినా మొక్కవోని దీక్షతో పోరాడమని , ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలమే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయిందన్నారు . నిప్పు కొరకాస్ లాగా మండి బలిదానాలు చేసుకున్న విద్యార్థులు ఎందరో ఈ రాష్ట్రం కోసం పోరాడితే ఈనాడు ఏదో పదవులు ఆశించి ఆనాడు పోరాడలేదని ప్రచారాలు చేయడం కేసీఆర్ కుటుంబం పనిగా పెట్టుకుందన్నారు . తెలంగాణ వస్తె బ్రతుకుతో పాటు బ్రతుకుదెరువు ఉంటది అనుకున్నాం కానీతెలంగాణ వచ్చినాక మనల్ని పక్కకు నెట్టేశారని ఆవేదన వ్యక్తంచేశారు . తెలంగాణ ను పక్కకు పెట్టీ భారత పార్టీ పెట్టుకున్నరు ఇంత పోరాడినందుకు కనీసం ఇల్లు అయినా ఇస్తారనుకున్నాం కానీ ఇవ్వలేదని అన్నారు . ఈ ప్రభుత్వంలో కాస్త గుర్తింపు వచ్చిందని కౌన్సిల్ లో కూడా ఉద్యమ కారులు గురించి లేవనెత్తాను అన్నారు . ప్రతి ఉద్యమ కారుడికి 250 గజాల జాగా ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు . ఉద్యమ కారుల మిగిలిన దానికి కూడా పోరాడాల్సిన అవసరమే ఉన్నది .మన ఆకాంక్ష ను ప్రభుత్వానికి తెలిజేస్తా , హామీ అమలు అయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు . ఉద్యమ రికార్డు ను కాపాడాల్సిన అవసరం ఉందనికేసీఆర్ పాత్ర లేదని అనను కానీ , ఆయన పాత్ర తక్కువఅనిసకల జనుల పోరాట ఫలమే తెలంగాణ సాధ్యం అయిందన్నారు . చరిత్ర వక్రీకరించబడుతుంది , దాన్ని మనం మార్చాలని కేవలం కేసీఆర్ మాత్రమే తెలంగాణ సాధకుడని , ఉధ్యామకారులను హేళన చేసి బలవంతంగా పక్కకు నెట్టివేశారని వివరించారు . పార్టీ ఐతే పెట్టాం కానీ , డబ్బుల తో నిండిపోయిన ఈ రోజుల్లో నెట్టుక రాలేకపోతున్నామని రాజకీయాలు డబ్బు చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగాలని కోరుతున్నట్లు ప్రకటించారు . ఖచ్చితంగా రాజకీయాలు మారాలనిజిల్లాలో , రాష్ట్రం లో మా బలం తక్కువే అయినా 7 ఏళ్లు గడిచినా కూడా దుకాణం బంధు మాత్రం చేయలేదన్నారు . కాళేశ్వరం వద్దు అన్నా కేసీఆర్ వినలేదన్నారు .కరెంట్ కొనుగోలులో కూడా లోపాలున్నాయన్నాం . ఇపుడు మేము చెప్పింది నిజం అయిందని స్పష్టం చేశారు . పని చేసుకుంటూ పోతే ఫలితం అదే వస్తుందని100 ఏళ్ళు పోరాడితే గాని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మనషులుగా మిగలాలి డబ్బులుగా , భూములుగా కాదన్నారు . 7 ఏళ్లలో చాలా నిస్పృహకు గురయ్యాం కానీ మూత వేసుకోలేదని ఎక్కడో ఒక దగ్గర లక్ష్యాన్ని చేరుకుంటాం అని కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించాలని నాయకులకు సూచించారు . త్వరలో విస్తుత స్థాయి సమావేశం ఉంటుందని నిరుద్యోగం ఈ జిల్లాలో బాగా ఉందని , ఉపాధి అవకాశాలు లేక మాదక ద్రవ్యాలకు , డ్రగ్స్ కు అలవాటు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు . కుల గణన గొప్ప విషయం అని కష్టం లేకపోతే ఫలితం ఉండదు . మా కష్టానికి ప్రతిఫలమే తెలంగాణ రాష్ట్రం మేమే , మాకే అంటే కుదరదు మానవీయ మార్చేందుకు మీరందరూ కలసి రావాలి . వారం రోజుల్లో జిల్లా కమిటీ ప్రకటిస్తాం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గోపగాని శంకర్రావు , తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులుగా షేక్ సర్దార్ హుస్సేన్ , తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ , రాష్ట్ర యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీం పాషా , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు , ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటిన ఆసరయ్య , ఖమ్మం నగర నాయకులు ఎస్కే మహబూబ్ బాషా , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ , వైరా నియోజకవర్గ నాయకులు ఎస్కే అక్బర్ , డేవిడ్ తదితరులు పాల్గొన్నారు .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే 12, ( నగర నిజం ప్రతినిధి):ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్ద తండా నందు జయరాం బుజ్జి(లాలి) దంపతుల కుమారుడు సాయి కుమార్ శిరీష వివాహ వేడుక కార్యక్రమం పెద్ద తండా లోనీ వారి స్వగృహం నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.కిషోర్,బానోత్.హరి నాయక్, పూల్ చంద్,మోహన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గురించి లూజ్ కామెంట్స్ చేస్తే నడిరోడ్డులో బట్టలు విప్పి గుంజీలు తీయిస్తా

- ఈటెల రాజేందర్ ఇప్పటికైనా నల్లి కుట్ల రాజకీయాలు మానుకో..
- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి హెచ్చరిక



హైదరాబాద్ మే 12 (నగరనిజం న్యూస్ )సిఎం రేవంత్ రెడ్డి గురించి కానీ.. కాంగ్రెస్ పార్టీ గురించి కానీ మళ్ళీ ఇంకో సారి లూజ్ కామెంట్స్ చేస్తే నడిరోడ్డులో బట్టలు విప్పి గుంజీలు తీయిస్తా నని బిజెపి ఎంపీ ఈటె రాజేందర్ ను పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి హెచ్చరించారు.ఆదివారం గాంధీ భావనలో లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈటెల రాజేందర్ ఇప్పటికైనా నల్లి కుట్ల రాజకీయాలు.. మానుకో లిమిట్స్ దాటి నువ్వు మాట్లాడావు...అందుకే నేను లిమిట్స్ దాటి సమాధానం ఇస్తున్ననాన్నారు. నీ నియోజక వర్గ ప్రజల సమస్యలపై ఒక్కరోజైనా.. సీఎం రేవంత్ రెడ్డి నీ కలవలేదు కదా..? నువ్వు బీజేపీ లో కోరుకున్న పదవులు రాకపోయే సరికి గంజాయి తాగిన వాడి లెక్క... ఓ సైకో లాగా మారిపోయావన్నారు. నువ్వు పార్లమెంట్ భాష లో ప్రశ్నించు... అదే భాష లో సమాధానం ఇస్తాం భూతులు మాట్లాడితే... బూతుల తోనే సమాధానం చెప్తాం నీకు పదవి రాలేదని ప్రస్తేషన్ లో మాట్లాడుతున్నావేమో అని సిఎం రేవంత్ రెడ్డి జాలి తో వదిలేస్తున్నట్టు ఉన్నాడు కానీ మేము అలా వదిలేయం అని అన్నారు.నువ్వు అడవిలో తుపాకులు పట్టిన అనుకుంటున్నవేమో.. నేను జనం లోనే తుపాకులు పట్టిన వాళ్ళం.. నీకు అంత సీన్ లేదు నువ్వు ఫోకస్ కావాలని అని అనుకుంటే ఇంకో పార్టీ నీ ఎంచుకో.. కాంగ్రెస్ జోలికి రాకు.. వస్తే.. బట్టలు వ ఊడ తీసుడే నని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే జియంఆర్ ఆదేశాల మేరకు తండ్రిని కోల్పోయిన అమ్మాయి పెళ్ళికి పుస్తే మెట్టెల అందజేత

- గత కొన్ని సంవత్సరాల నుంచి వందలాది నిరుపేద కుటుంబాలకు పుస్తె మెట్టెలు పంపిణీ చేసిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ దంపతులు
- దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ లో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటు బలమైన బీసీ నాయకుడిగా ముద్ర వేసుకున్న కోన రాజశేఖర్



మే 12,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర మండలం, అడవి అజీలాపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు చింతకుంట శ్రీనివాసులు రెండవ కుమార్తె శ్రావణి వివాహము సందర్భంగా శ్రావణి వారి కుటుంబ సభ్యులు జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ కలిసి మా అమ్మాయి శ్రావణి వివాహము సందర్భంగా తమరు పుస్తే మెట్టెలు అందించాలని కోరగా కోన రాజశేఖర్ దంపతులు వారు వెంటనే స్పందించి తప్పకుండా ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారంగానే మాట తప్పకుండా దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం శనివారం రాత్రి కోన నవ్య,రాజశేఖర్ దంపతులు పెళ్లి కుమార్తె శ్రావణి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడవి అజిలాపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ చిన్నయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు గౌడ్,గోవు ఆంజనేయులు,ఎం రాజు గౌడ్,సైబ శ్రీనివాసులు,అల్లి రాజన్న గారు, కావలి కృష్ణయ్య,ఎర్రగొల్ల కృష్ణయ్య ,వన్నాడ రాజు,హరిజన్ శంకరయ్య,కావలి శివుడు మరియు అడవి అజిలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు.

## వెంకమ్మ గూడ గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు చిర్ర నరసింహ కుటుంబంతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి మే 12 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిర్ర నరసింహ ఆధ్వర్యంలో సన్న రేషన్ బియ్యం లబ్ధిదారుడి చిర్ర నరసింహ ఇంటికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినీత వీరేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల సాములయ్య, గుండాల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులతో వెళ్లి లబ్ధిదారుడుతో కలిసి వారి ఇంట్లో భోజనం చేశారు. సన్నబియ్యం బువ్వ ఎలా ఉందమ్మా..! అని లబ్ధిదారులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడిగి తెలుసుకున్నారు.సన్న బియ్యం పంపిణీతో డీలర్ శ్రీనివాస్ గౌడ్ దగ్గరకు వెళ్లి సంతోషంగా సన్న బియ్యం తెచ్చుకొని వండుకొని తింటున్నామని లబ్ధిదారులు అన్నారు.డీలర్లు శ్రీనివాస్ గౌడ్ సన్న బియ్యం కదా అని లబ్ధిదారులకు తూకంలో మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, చేగుర్ సింగిల్ విండో డైరెక్టర్ సిఎటి మాల్ రెడ్డి, నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, గుండాల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, బి సతీష్ గౌడ్, ఎం యాదగిరి గౌడ్, ఎం భాస్కర్ గౌడ్, పెబ్బే శ్రీశైలం, పెబ్బే రవితేజ,వడ్డే శ్రీను, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, రాజశేఖర్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, వడ్డే కృష్ణ, బి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన పివిఆర్ క్రికెట్ టోర్నమెంట్




మొయినాబాద్,12(నగర నిజం):క్రీడలు ఆడటం వలన శరీర ధారగానికి ఎంతో ఆరోగ్యాన్ని కలిగిస్తాయని రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ మోహినబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మహేష్ జద్దిన్ మొయినాబాద్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డిలు అన్నారు. ఆదివారము మండల పరిధిలోని మున్సిపల్ పరిధిలోగల అజిత్ నగర్ లో పివిఆర్ పేరుతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి అధికారులు పాల్గొని గెలుపొందిన రెడ్డిపల్లి టీంకు నగదు బహుమతి లక్ష రూపాయలు రన్నర్గా నిలిచిన అజిత్ నగర్ టీంకు 50 వేల నగదును అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజంగా తీసుకొని కలిసిమెలిసి క్రీడలను ఆడినప్పుడే సంతోషాన్ని ఇస్తాయని అన్నారు పట్లల్ల వెంకట్రెడ్డి పట్ల మల్లారెడ్డి పేరుతో నిర్వహిస్తున్న ఈ క్రీడలు జిల్లా స్థాయిలో ఎంతో ఆదర్శంగా నిలిచాయని అన్నారు నిర్వహించడం ఒకే అయితే వారికి కృషి చేయడం మరొక వ్యక్తి అని సూచించారు వారం రోజులపాటు క్రీడలను సజావుగా దగ్గర ఉంటే నిర్వహిస్తున్న బిందు రెడ్డి చెన్నారెడ్డి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ క్రీడల వల్ల గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ స్నేహ సంబంధాలతో పాటు ఎంతో ప్రేమ అనురాగాలు పొందుతారని వారన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ మన శ్రీనివాస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ వల్లే కులగణన సాధ్యం

- దేశవ్యాప్తంగా కుల గణన హర్షనీయం:
- జాతీయ బీసీ సంక్షేమ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య .
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య వల్లే బీసీ కులగనన: జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ గౌడ్, మెదక్ జిల్లా అజెండా సెక్రెటరీ ఇమాంపురం వెంకటేష్ గౌడ్.



మెదక్ బ్యూరో/ నగర నిజం: ప్రధాని నరేంద్ర మోడీ వల్లే కులగన్న సాధ్యమైందని దేశవ్యాప్తంగా కులగన్న నిర్వహించడం అర్షనీయమని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల వారీగా కులాగనాన నిర్వహించడం అనేది చారిత్రాత్మక విజయమని. గత 50 సంవత్సరాల నుండి బీసీ ఉద్యమం కొరకు ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని, ప్రధాని నరేంద్ర మోడీ బీసీలకు పెద్దపీట వేస్తున్నారని కుల వృత్తులను కాపాడుతాడని రాజ్యసభ సభ్యుల ఆర్ కృష్ణయ్య మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ గౌడ్, మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గౌడ్, మెదక్ జిల్లా సెక్రెటరీ అశోక్, సత్యనారాయణ శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం కోసమని వెళ్ళింది.... కనిపించకుండా అదృశ్యమయ్యింది

- శంషాబాద్ లో మిస్టరీగా మారిన యువతి అదృశ్యం
- కూతురు జాడ కోసం 25 రోజులుగా పీఎస్ చుట్టూ యువతి తల్లి ప్రదక్షిణలు
- యువతి శంషాబాద్ (మం) లోని జూకల్ గ్రామానికి చెందిన చాకలి భార్గవి
- మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు









LOOK OUT NOTICE

| | | | |
|---|---|---|---|
| 1. | Type of Person( Missing, Kidnapping , deserter, wanted, Escaped, Unidentified person, Unidentified Body, arrested persons) | : | WOMAN MISSING |
| 2. | District | : | CYBERABAD |
| 3. | Police Station | : | RGI Airport, |
| 4. | FIR No. | : | 371/2025 |
| 5. | FIR date | : | 19-04-2025 |
| 6. | Act & Sections | : | WOMAN MISSING |
| 7. | Name | : | Kum. Chakali Bhargavi, D/o. Shankaraiah, age: 18yrs, Occ: Pvt. Job, R/o. Rallaguda Doddi, Shamshabad, RR District. |
| 8. | Sex | : | Female |
| 9. | Age | : | 18 Years |
| 10. | Year of Birth | : | -- |
| 11. | Height | : | 5'3" feet |
| 12. | Build | : | Medium |
| 13. | Complexion | : | Fair skin |
| 14. | Eye type | : | Normal |
| 15. | Deformity type | : | -- |
| 16. | Face type | : | Oval Shaped face |
| 17. | Hair type | : | Black |
| 18. | ID marks | : | Not known |
| 19. | Languages | : | Telugu |
| 20. | Address | : | Old PS area, Shamshabad, Rangareddy district. |
| R | District | : | Ranga Reddy Dist |
| 22. | Police Station | : | RGI Airport |
| 23. | Dress worn | : | Meroon colour Top, Gold colour chunni and Leggin |
| 24. | Date of Missing | : | 16-04-2025 |
| 25. | Place of Missing | : | Rallaguda Doddi, Shamshabad, RR District. |

The brief facts of the case are that the complainant's daughter, Chakali Bhargavi, D/o Shankaraiah, aged 18 years, occupation: Sales Girl, resident of Rallaguda Road, Shamshabad, is working at a cloth shop named Anjaneyulu Cloths, located on Old PS Route. As usual, on 16.04.2025 at around 08:30 hrs, she left home stating that she was going to work. However, she did not return home by night. Concerned, the complainant went to the said shop and inquired about her daughter. The shop owner, Mr. Anjaneyulu,' informed her that Bhargavi had left the shop at around 19:15 hrs. The complainant later came to know that her daughter had spoken over the phone with one person named Diwaker (Mobile No: 9392029950), and she suspects that he might have taken her daughter. At the time of leaving the house, Bhargavi was wearing a maroon-colored top, a gold-colored chunni, and leggings. Her physical description is: height - 5.3 feet, brownish complexion, and round-shaped face. The complainant has requested necessary action in the matter.

All Inspectors/SHO's of T.S & A. P states any clues came forth please informed to P.S. RGI Airport, Cyberabad to Phone No. 9491053295 or Police Control Room No: 100 / 040 27853408 or 9490617305, 9492400313.

Investigation Officer
RGI Airport, Cyberabad.

రాజేంద్రనగర్, మే 12(నగరనిజం ప్రతినిధి):ఉద్యోగం కోసమని వెళ్లిన ఓ యువతి కనిపించకుండా అదృశ్యం కావడం మిస్టరీగా మారింది. అదృశ్యమైన కూతురు జాడ కోసం శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలిక తల్లి.... కూతురు జాడ కోసం 25 రోజులుగా పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. అదృశ్యమైన బాలిక శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన చాకలి భార్గవి (19) గా గుర్తించిన పోలీసులు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కనిపించకుండా అదృశ్యమైన భార్గవి ఆచూకీ కనిపెట్టాల్సిందిగా కోరుతూ జూకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యానందం,మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, స్థానిక నేత సిద్దులు బాధితురాలు తల్లితో కలిసి ఆదివారం నాడు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులను ఆశ్రయించారు.బాధితురాలు తల్లి చాకలి శమంత తో పాటు పోలీసుల కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని జూకల్ గ్రామానికి చెందిన చాకలి శమంత తన కూతురు భార్గవి తో కలిసి గత కొంతకాలంగా శంషాబాద్ లో నివాసం ఉంటోంది. ఈ మేరకు భార్గవి శంషాబాద్ లోని ప్రైవేట్ వస్త్ర దుకాణంలో ఉద్యోగం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 16వ తేదీన డ్యూటీ కోసం ఇంటి నుండి బయలుదేరిన భార్గవి (19) ఇప్పటివరకు ఇంటికి చేరుకోలేదు. దీంతో రెండు రోజుల పాటు కూతురు జాడ కోసం బంధువుల ఇళ్లల్లో వెతికిన తల్లి శమంత కూతురు జాడ లభించకపోవడంతో ఏప్రిల్ 19 న శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. తల్లి శమంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు. అయితే బాధితురాలు భార్గవి మొబైల్ ఫోన్ స్విచాఫ్ అని వస్తుండడంతో పోలీసులు ఆచూకీ కనిపెట్టలేకపోతున్నారు. మరోవైపు కన్న కూతురు కనిపించకుండా అదృశ్యం కావడంతో తల్లడిల్లిపోయిన ఆ మాతృమూర్తి గడిచిన 25 రోజులుగా కూతురు జాడ కనిపెట్టాల్సిందిగా కోరుతూ పోలీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. తన కూతురు ఎక్కడ ఉందో కనిపెట్టి తనకు అప్పగించాల్సిందిగా శమంత పోలీసులను వేడుకుంటోంది. ఈ మేరకు భార్గవి తల్లి శమంత ఆదివారం నాడు జూకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యానందం, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, స్థానిక నేత సిద్దులు తో కలిసి మరోసారి ఆర్.జి.ఐ.ఏ పోలీసులను ఆశ్రయించారు.అయితే భార్గవి అదృశ్యమై 25 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు పోలీసులు ఆగజాడను కనిపెట్టలేకపోయారు. దీంతో భార్గవి అదృశ్యం మిస్టరీగా మారింది.

**ఆటో డ్రైవర్ పై అనుమానాలు...!**

తన కూతురు భార్గవి అదృశ్యం వెనక ఓ ఆటో డ్రైవర్ ప్రమేయం ఉందని ఆమె తల్లి శమంత అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మహేశ్వరం మండలానికి చెందిన ఆటో డ్రైవర్ శంషాబాద్ వద్ద ఆటో నడుపుతూ తన కూతుర్ని మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసి ఉంటాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## వైభవోపేతంగా నరసింహుడి జయంతి ....

- సుదర్శన హోమం, కల్యాణ మహోత్సవంలో భారీగా పాల్గొన్న భక్తులు ...





మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్ :తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రామాలయం సమీపంలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు ఆదివారం వేదమంత్రాల వేద పండితుల సమక్షంలో ఉదయం సుదర్శన హోమం స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.. ఆలయ కమిటీ నిర్వాహకులు మామిండ్ల కృష్ణ, కంటాయపాలెం వేణుగోపాల్, ప్రవీణ్ లు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అర్చన అభిషేకాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. కళ్యాణ మహోత్సవంలో మహిళలు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, కౌన్సిలర్ నారాయణ గుప్తా, పల్లెర్ల రవీందర్ గుప్తా, ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీచూర్ణం విద్యాసాగర్, డాక్టర్ ప్రదీప్ సింహ, అహోబిలం శ్రీనివాస్, యాదగిరి స్వామి విష్ణు, లక్ష్మణ్, మాలే కుమార్ గుప్తా నాగులు మహేష్ యాదవ్ , రమేష్ గుప్తా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

13 మంగళవారం,మే,2025

# ఎప్సెట్ ఫలితాలలో తూప్రాన్ గీతా కాలేజ్ విద్యార్థుల విజయ కేతనం



మెదక్ బ్యూరో/ నగర నిజం ఆదివారం విడుదలైన ఎప్ సెట్ ఫలితాలలో తూప్రాన్ గీతా కాలేజ్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.ఇంజనీరింగ్ విభాగంలో షేక్ అక్రం 4887 ర్యాంకు తోనూ, కేతావత్ ఆశీర్వాదం 5164 ర్యాంకు తోను మరియు ఏ.సాయి నిహంత్ 5347 ర్యాంకు తోను ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు ,చైర్ పర్సన్ పి.ఉష ,డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్ , కె.నారాయణ గుప్త , ఎం. వి.కృష్ణ , కె. వి.ప్రసాద్ ప్రిన్సిపాల్ టి.రాజు మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# వెన్నెల ఫౌండేషన్ సమ్మర్ క్యాంపులో ' మదర్స్ డే ' వేడుకలు




ఇబ్రహీంపట్నం మే 12 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీట్ లో కొనసాగుతున్న వెన్నెల ఫౌండేషన్ సమ్మర్ క్యాంపులో ఆదివారం మదర్స్ డే వేడుకలు వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ ఆనంగారి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్స్ డేను పురస్కరించుకొని అమ్మయొక్క గొప్పతనాన్ని కేక్ కట్ చేసి స్వీట్ల రూపంలో పంచుకున్నారు. ఈ సందర్భంగా వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ... జన్మజన్మల పేగుబందం, వెలకట్టలేని ప్రేమానుబంధం, తల్లి,బిడ్డల ఆత్మీయ అనుబంధమే మాతృ దినోత్సవం అన్నారు. సమాజంలో కల్మషం లేనిది కేవలం అమ్మ ప్రేమ ఒక్కటేనని అన్నారు. నిస్వార్ధ ప్రేమకు నిదర్శనం అమ్మ అని అన్నారు. ఆపదలో అండగా నిలిచే కొండంత ధైర్యం అమ్మ అని అన్నారు. బిడ్డల సంతోషాల్లో తమ సంతోషాన్ని వెతుక్కునే మాతృమూర్తి అమ్మ అని చెప్పారు. ఆప్యాయతను, అనురాగలను పంచేది కేవలం అమ్మ ప్రేమ ఒక్కటేనని అన్నారు. సమస్త సృష్టికి ప్రతిరూపం.. మానవ జన్మకు మణిరూపం అన్నారు. ఎన్ని యుగాలు మారినా.. ఎన్ని తరాలు దాటినా మారని మాధుర్యం అమ్మ ప్రేమ అని అన్నారు. అమ్మ ప్రేమ వెలకట్టలేనిధని పేర్కొన్నారు. అనంతరం మాతృ దినోత్సవం సందర్భంగా తల్లులందరికి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులను పిల్లలు గౌరవించాలని సూచించారు. అనంతరం పిల్లలు సాంస్కృతి కార్యక్రమాలు చేశారు. మాతృ దినోత్సవ వేడుకల్లో అమ్మలు, వెన్నెల ఫౌండేషన్ సభ్యులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకమ్మగూడ. గ్రామంలో సబ్ చౌక ధర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,







షాద్నగర్ ప్రతినిధి మే 12 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, గుండాల గుండాల సాములయ్య, మరియు రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ హాజరై నూతన చౌక ధర దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, నందిగామ మాజీ ఎంపీటీసీలు దేపల్లె కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, చేగుర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం, పసుల బుచ్చయ్య, ఆవుల శివశంకర్, వెంకమ్మగూడ మాజీ వార్డు సభ్యులు గుండాల శోభారాణి వేణుగోపాల్, చేగుర్ మాజీ వార్డు సభ్యులు ఏం భాస్కర్ గౌడ్, ఎం యాదగిరి గౌడ్, వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం అంజన్ గౌడ్, బి సతీష్ గౌడ్, గుండాల వేణుగోపాల్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, గుండాల అనిల్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, గుండాల మల్లేష్, బి శ్రీనివాస్ గౌడ్, ఇటికల శ్రీనివాస్, వడ్డే శ్రీను, బుయ్యాల శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భార్గవి ఆచూకీ కనిపెట్టండి -జూకల్ నేతలు

- శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులకు మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యానందం, మల్లారెడ్డి, సిద్దులు విజ్ఞప్తి
- తల్లి బాధను అర్థం చేసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి





రాజేంద్రనగర్, మే 12(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ లో ఉద్యోగం కోసం అని వెళ్ళి కనిపించకుండా అదృశ్యమైన భార్గవి ఆచూకీ తక్షణమే కనిపెట్టాలని పలువురు జూకల్ గ్రామానికి చెందిన నేతలు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. భార్గవి అదృశ్యమై 25 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు పోలీసులు ఆచూకీ కనిపెట్టలేకపోవడంతో ఆమె తల్లి తల్లడిల్లి పోతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం నాడు భార్గవి తల్లి చాకలి శమంత తో కలిసి పోలీసులను కలిసిన జూకల్ మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యానందం, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, స్థానిక నేత సిద్దులు పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ రెడ్డి, సత్యానందం, మల్లారెడ్డి, సిద్ధులు.... నిరుపేద కుటుంబానికి చెందిన భార్గవి జీవనోపాధి కోసం శంషాబాద్ వద్ద ఓ ప్రైవేటు వస్త్ర దుకాణంలో పనిచేస్తుందని చెప్పారు. అయితే ఏప్రిల్ 16వ తేదీన డ్యూటీ కి వెళ్ళిన భార్గవి కనిపించకుండా అదృశ్యమైందని వివరించారు. ఈ విషయమై ఏప్రిల్ 19వ తేదీన ఆమె తల్లి శమంత శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఇప్పటివరకు బాలిక ఆచూకీ కనిపెట్టలేకపోయారని శ్రీనివాస్ రెడ్డి, సత్యానందం, మల్లారెడ్డి, సిద్ధులు వాపోయారు. భార్గవి అదృశ్యమై 25 రోజులు కావస్తున్నా పోలీసులు ఇప్పటివరకు ఆమె ఆచూకీని కనిపెట్టలేకపోయారని, దీంతో ఆమె తల్లి కూతురు కోసం తల్లడిల్లిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. శమంత కుటుంబ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని పోలీసులు తక్షణమే భార్గవి ఆచూకీ కనిపెట్టాలని వారు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా భార్గవి అదృశ్యానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యానందం, మల్లారెడ్డి, సిద్ధులు పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. భార్గవి కనిపించకుండా పోయి 25 రోజులు కావస్తుండడంతో ఆమె ఎలా ఉందోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

# చేగుర్ గ్రామంలో లిమ్స్ హాస్పిటల్ , బిగ్ టివి సహకారంతో ఉచిత శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్









షాద్నగర్ ప్రతినిధి మే 12 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో బిగ్ టివి లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ రామ్ రాజ్ సహకారంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, హాజరై చేగుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంప్ ప్రారంభించారు మరియు గ్రామస్తులు వచ్చి ట్రీట్మెంట్ తీసుకుని సరియైన మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, నందిగామజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం, పసుల బుచ్చయ్య, ఏం అంజన్ గౌడ్, ఆవుల శివశంకర్, ఏం యాదగిరి గౌడ్, ఎం భాస్కర్ గౌడ్, పబ్బే శ్రీశైలం పబ్బే రవితేజ, నిమ్స్ హాస్పటల్, సిబ్బంది, బిగ్ టివి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

- చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కూల్చడం దారుణం
- రాష్ట్రంలో 32 చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలను వినియోగంలోకి తేవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ శేరిగుడ పెద్ద చెరువు కట్టకింద కూల్చివేసిన చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఆదివారం ఆయన మత్స్యకారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని, చేపపిల్లల ట్యాంకులను, చెట్లను మొత్తం కూల్చువేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో దాదాపు 32 చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వెంటనే వాటిని వినియోగంలోని తేవాలన్నారు. రాష్ట్రంలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్య సొసైటీల అకౌంట్లలలో నగదు జమ చేయాలని కోరారు. చేపల మార్కెట్ నిర్మాణ పేరుతో అధికారులు తమ కమీషన్లకు ఆశపడి చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కూల్చడం చాలా దారుణమన్నారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15న మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర వ్యాప్త ధర్నాకు సీపీఐ(ఎం) పార్టీ పూర్తిగా మద్దతు ప్రకటిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, జగన్, మత్స్యకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు గోరెంకల నర్సింహ, చెనమోని శంకర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ్, మత్స్యకారులు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తొండుపల్లి వద్ద కారులో చెలరేగిన మంటలు





రాజేంద్రనగర్, మే 12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద నడుస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల దాటికి కారు పూర్తిగా కాలి బూడిదయింది. మరోవైపు మంటలను గమనించిన డ్రైవర్ కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మంటలను ఆర్పి వేయించారు. ఈ ఘటన తొండుపల్లి వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ఆదివారం నాడు చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... టాటా జస్ట్ కారు ( టీఎస్ 11, యుబి 7861) తొండుపల్లి వద్ద రైల్వే బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ఉన్నట్లుండి ఇంజన్ లో నుండి మంటలు చెలరేగాయి. హైదరాబాద్ లోని ఎల్బీనగర్ నుండి షాద్నగర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.అయితే మంటలను గమనించిన కారు డ్రైవర్ హుస్సేన్ (31) కింద దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మరోవైపు సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న శంషాబాద్ రూరల్ పోలీసులు మంటలు ఆర్పి వేయించారు. కారు ఇంజన్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# దేశానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టిన యువకుడిపై కేసు నమోదు

- నిందితుడు పాల్మాకుల్ గ్రామానికి చెందిన సయ్యద్ ఇక్రముద్దీన్ గా గుర్తించిన పోలీసులు
- కేసు నమోదు





రాజేంద్రనగర్, మే 12(నగరనిజం ప్రతినిధి):భారత్, పాకిస్తాన్ దేశాల మధ్యన యుద్ధం కొనసాగుతున్న తరుణంలో దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన ఓ యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన ఇక్రముద్దీన్ (25) గా గుర్తించినట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి ఆదివారం నాడు ప్రకటించారు. సిఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన సయ్యద్ ఇక్రముద్దీన్ (25) అనే యువకుడు భారత్ పాకిస్తాన్ దేశాల మధ్యన యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో దేశానికి వ్యతిరేకంగా ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టాడు. ఈ విషయంపై ఆగ్రహించిన స్థానికులు బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని శంషాబాద్ రూరల్ పోలీసుల తో పాటు ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు సయ్యద్ ఇక్రముద్దీన్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు.

# నజీబ్ నగర్ గ్రామంలో పాశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు “డా దేవి రెడ్డి”



మొయినాబాద్,12(నగర నిజం) : నజీబ్ నగర్ గ్రామంలో పశువైద్య అధికారి డా.దేవి రెడ్డి వి ఎ ఎస్ గారు పశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా గాలికుంటు టీకాలు ప్రోగ్రామ్ జరిగింది కాబట్టి రైతుల పశు లకు తప్పకుండా గాలి కుంటూ వ్యాధి టీకాలు వేయించాలి.పశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా గాలికుంటు టీకాలు , పశువులు అన్నిటికి ఇవ్వడం జరుగుతుంది.ఈ ప్రోగ్రామ్ లో బాగంగా ఈ రోజు నజీబ్ నగర్ గ్రామంలో ఉచితంగా వాక్సిన్ ఇవ్వడం జరిగింది. రేపు కూడా వాక్సినేషన్ ప్రోగ్రామ్ నజీబ్ నగర్ లో జరుగుతుంది.కావున రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి.. ఈ కార్యక్రమంలో ఓ . ఎస్ రవి, రైతులు పాల్గొన్నారు.

# వెన్నెల ఫౌండేషన్ సమ్మర్ క్యాంపులో ‘ మదర్స్ డే ‘ వేడుకలు




ఇబ్రహీంపట్నం మే 12 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీట్ లో కొనసాగుతున్న వెన్నెల ఫౌండేషన్ సమ్మర్ క్యాంపులో ఆదివారం మదర్స్ డే వేడుకలు వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ ఆనంగారి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్స్ డేను పురస్కరించుకొని అమ్మయొక్క గొప్పతనాన్ని కేక్ కట్ చేసి స్వీట్ల రూపంలో పంచుకున్నారు. ఈ సందర్భంగా వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ... జన్మజన్మల పేగుబంధం, వెలకట్టలేని ప్రేమానుబంధం, తల్లి,బిడ్డల ఆత్మీయ అనుబంధమే మాతృ దినోత్సవం అన్నారు. సమాజంలో కల్మషం లేనిది కేవలం అమ్మ ప్రేమ ఒక్కటేనని అన్నారు. సృష్టికి మూలం అమ్మ అని అన్నారు. నిస్వార్థ ప్రేమకు నిదర్శనం అమ్మ అని అన్నారు. ఆపదలో అండగా నిలిచే కొండంత ధైర్యం అమ్మ అని అన్నారు. బిడ్డల సంతోషాల్లో తమ సంతోషాన్ని వెతుక్కునే మాతృమూర్తి అమ్మ అని చెప్పారు. ఆప్యాయతను, అనురాగలను పంచేది కేవలం అమ్మ ప్రేమ ఒక్కటేనని అన్నారు. సమస్త సృష్టికి ప్రతిరూపం.. మానవ జన్మకు మణిరూపం అన్నారు. ఎన్ని యుగాలు మారినా.. ఎన్ని తరాలు దాటినా మారని మాధుర్యం అమ్మ ప్రేమ అని అన్నారు. అమ్మ ప్రేమ వెలకట్టలేనిధని పేర్కొన్నారు. అనంతరం మాతృ దినోత్సవం సందర్భంగా తల్లులందరికి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులను పిల్లలు గౌరవించాలని సూచించారు. అనంతరం పిల్లలు సాంస్కృతి కార్యక్రమాలు చేశారు. మాతృ దినోత్సవ వేడుకల్లో అమ్మలు, వెన్నెల ఫౌండేషన్ సభ్యులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

- చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కూల్చడం దారుణం
- రాష్ట్రంలో 32 చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలను వినియోగంలోకి తేవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ



ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ శేరిగుడ పెద్ద చెరువు కట్టకింద కూల్చివేసిన చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని సోమవారం ఆయన మత్స్యకారులతో, సీపీఎం నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని, చేపపిల్లల ట్యాంకులను, చెట్లను మొత్తం కూల్చువేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో దాదాపు 32 చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వెంటనే వాటిని వినియోగంలోని తేవాలన్నారు. రాష్ట్రంలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్య సొసైటీల అకౌంట్లలలో నగదు జమ చేయాలని కోరారు. చేపల మార్కెట్ నిర్మాణ పేరుతో అధికారులు తమ కమీషన్లకు ఆశపడి చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కూల్చడం చాలా దారుణమన్నారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15న మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర వ్యాప్త ధర్నాకు సీపీఐ(ఎం) పార్టీ పూర్తిగా మద్దతు ప్రకటిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, జగన్, మత్స్యకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు గోరెంకల నర్సింహ, చెనమోని శంకర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ్, మత్స్యకారులు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని మునగనూరులో ముగిసిన క్రికెట్ సంబరాలు

- మునగనూరు ప్రీమియర్ లీగ్ లో
- సన్ షైన్ టైగర్స్ విజేతగా నిలిచిన ఉత్సాహభరిత టోర్నమెంట్







తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని మునగనూరు గ్రామంలో గత వారం రోజులుగా ఎంతో ఉత్సాహంగా మునగనూరు ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సాయిబాబా గుడి సమీపంలోని గ్రౌండ్ ఈ టోర్నీకి వేదికైంది. గ్రామ యువత, క్రికెట్ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో సన్ షైన్ టైగర్స్ జట్టు తన ప్రతిభను చాటుతూ విజేతగా నిలిచింది. ఫైనల్లో వారి ఆటతీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. విజేత జట్టుకు రూ.1,00,000 నగదు బహుమతి, ట్రోఫీలు,మెమెంటోలు అందజేశారు. ద్వితీయ బహుమతి పొందిన జట్టుకూ రూ.50,000 నగదు బహుమతి, గుర్తింపుగా ట్రోఫీలు , మెమొంటోలు అందించారు.ఈ లీగ్ నిర్వహణకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి ముఖ్యంగా లక్ష రూపాయల స్పాన్సర్‌గా సహకరించారు. అలాగే రెండో బహుమతిని మాజి మూడో వార్డు మెంబర్ గుత్తా వెంకట్ రెడ్డి ,మోహన్ గుప్తా తదితరులు సంయుక్తంగా అందించారని నిర్వాహకులు తెలిపారు.గ్రామస్థులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మ్యాచ్‌లను వీక్షించడం, ఆటగాళ్లను ప్రోత్సహించడం ఈ లీగ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు ప్రత్యేక గుర్తింపులు, ఉత్తమ ఆటగాడిగా ఎంపికైనవారికి ప్రత్యేక ప్రశంసలు లభించాయి.”గ్రామ యువతను క్రీడలవైపు మళ్లించి, వారిలోని ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఇటువంటి టోర్నమెంట్ నిర్వహించనున్నాం,” అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామానికి క్రికెట్ పట్ల కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని ప్రతి ఒక్కరూ అభిప్రాయపడుతున్నారు.

# వడ్డెర వృత్తిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కార్మిక శాఖలో నిధులపై విచారణ కమిటీ వేయాలి
- వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఘ్నేష్
- దేశవ్యాప్త సమ్మెకు వడ్డెర వృత్తిదారుల సంఘం పూర్తి మద్దతు



ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : వడ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్ డిమాండ్ చేశారు. సోమవారం తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం దేరంగుల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్నికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై మాట్లాడుతూ... ఈ నేల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు తమ సంఘం మద్దత్తు ఇస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారులు అనేక సమస్యలు ఏదుర్కోన్నారని అన్నారు. వడ్డేర వృత్తిదారులకు ఏలాంటి రక్షణ లేదని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వడ్డెర వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చరిత్ర సాక్షి వడ్డెర వృత్తిదారులని అన్నారు. వడ్డెర వృత్తిదారులు శ్రమ ఫలితమే నేడు దేవాలయ కట్టాడాలు, ప్రాజెక్టు నిర్మాణం కానీ, కోట గోడలు, చెరువులు, కుంటలు నిర్మాణాలు, భవనాలు, రోడ్డు నిర్మాణాలలో వడ్డెర్ల కృషి ఎంతో ఉందని అన్నారు. క్వారీలపై, గట్టలపై పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులు అనేక మంది పని చేస్తున్న సందర్భంగా కాలు, చేతులు విరిగి వికాలాంగులుగా మారూతున్నారని అన్నారు. తమ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కావున వడ్డెర వృత్తిదారులు చనిపోతే రూ.25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని, అంగవైకల్యం చెందిన వారికి రూ. 15 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారులకు ఆధునిక యాంత్రాలు ఇవ్వాలని అన్నారు. ఆధునిక ప్రపంచంలో ఆధునిక యంత్రాలతో ఎలా పని చేయాలి అనే దానిపై శిక్షణ ఇవ్వాలని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు రుణాలు ఇవ్వాలని కోరారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారికి వడ్డెర వృత్తిదారులకు జీవిత భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు, బోదాసు వెంకటేష్, నర్ర పాండు, కుంచం శంకర్, నాయకులు గండికోట సత్యం, గండికోట కృష్ణ, వరికుప్పల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 17 ఏండ్ల కలయిక... అవదుల్లేని ఆనందం

- ఆప్యాయ పలకరింపులు... ఆత్మీయ కరచాలనాలు
- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : ఆప్యాయ పలకరింపులు.. ఆత్మీయ కరచాలనాలు... భావోద్వేగ సన్నివేశాలు వెరసి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికయింది. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 2007 – 08 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఒకేచోటుకు చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు 17 సంవత్సరాల తరువాత కలుసుకొని చాలా ఉత్సహంగా గడిపారు. గతాన్ని నెమరేసుకొని ఆనందంగా గడిపారు. ఒకరితో ఒకరు గతాన్ని పంచుకున్నారు. ముందుగా భారత్ – పాక్ యుద్ధంలో మరణించిన వీర జవాన్లకు, నాటి ఉపాధ్యాయురాలు వసంత, తోటి స్నేహితులకి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు హాజరై మాట్లాడారు... విద్యార్థులంతా ఒక్కొక్కరూ ఒక్కో రంగంలో సెటిల్ అవ్వడం, స్థిరపడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అప్పటి క్రమశిక్షణ నేడు విద్యార్థుల జీవితంలో స్థిరపడటానికి ఉపయోగపడిందని గుర్తు చేశారు. అన్నింటికీ మించిన బంధం స్నేహబంధం ఒక్కటేనని, కులమాతాలకు అతీతంగా ఉంటూ అందరూ కలిసి మెలిసి ఉండాలని చెప్పారు. ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవాలని కోరారు. విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సమస్యలు, విద్యా వ్యవస్థ మెరుగుపడడానికి గవర్నమెంట్ స్కూల్ పునర్జీవన కోసం అందరూ కలసి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల కృషి, వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువద్దన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా తోటి స్నేహితులకు అండగా నిలబడాలనే నిర్ణయం తీసుకున్నారు. 17 సంవత్సరాల తర్వాత ఒకేచోట చేరడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అనంతరం అలనాటి గురువులకు జ్ఞాపికలు అందజేసీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరంలో విద్యార్థులు చేరుటకు ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాల కోడ్ (12038)తో దోస్త్ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని, మొదటి వెబ్ ఆప్షన్ గా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలని ఎంపిక చేసుకోవాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా కొనసాగుతున్న ఈ కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ (లైఫ్ సైన్సెస్, డెయిరీ సైన్స్ మరియు క్రాప్ ప్రొడక్షన్), బిఎస్సి (ఫిజికల్ సైన్సెస్), లాంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. పిహెచ్. డి, నెట్, సెట్ మొదలైన అత్యున్నత విద్యార్హత కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన జరుగుతోందని, ఎన్ఎస్ఎస్, కెరీర్ గైడెన్స్, పీజీ ఎంట్రన్స్ కోచింగ్ మొదలైన శిక్షణ తరగతులతో విద్యార్థులు తమ భావి జీవితానికి బంగారు బాటలు వేస్తున్న కళాశాలకు విద్యార్థులు మొదటి ఆప్షన్ ఇవ్వాలని కోరారు. ఈనెల 21 వరకు ఆన్లైన్లో రూ.200 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆప్షన్లు ఈనెల 22 వరకు ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. తొలిదశ సీట్ల కేటాయింపు 29న జరగనుండగా, సెల్ఫ్ రిపోర్టింగ్ మే 30 నుంచి జూన్ 9 వరకు చేసుకోవచ్చు అన్నారు. వివరాలకు చరవాణి నంబర్లు 8919996725, 9441705076, 938106920 లలో సంప్రదించాలని సూచించారు.

# ప్రజావాణికి 46 ఫిర్యాదుల వెల్లువ



ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : ప్రజావాణి అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం రెవెన్యూ శాఖ - 21, ఇతర శాఖలకు %-% 25, మొత్తం 46 దరఖస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలపై యువత ఆసక్తిని పెంచుకోవాలి

- ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలి
- క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహధం
- పీఆర్టీయూ మ్యాగ్జిన్ సబ్ ఎడిటర్ జగన్మోహన్
- నంచర్ల శ్రీనివాస్ బాబు జ్ఞాపకార్థంగా క్రికెట్ ప్రారంభం




ఇబ్రహీంపట్నం, మే 12 ( నగరనిజం ) : క్రీడలపై యువత ఆసక్తిని పెంచుకోవాలని పీఆర్టీయూ మ్యాగ్జిన్ సబ్ ఎడిటర్ దినపత్రిక బెల్లి జగన్ మోహన్ అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో నంచర్ల శ్రీనివాస్ బాబు జ్ఞాపకార్థంగా, ఆర్గనైజర్లు మారగోని సుధాకర్, పెండ్యాల శ్రీనివాస్, పొగాకు రమేష్, సూరం పురుషోత్తం రెడ్డి, సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ గ్రామస్థాయిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఆరోగ్యకరంగా జీవించాలని కోరారు. యువకులు, విద్యార్థులు చెడు వ్యసరాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తేదీ 11 నుండి 27 వరకు 8 జట్లతో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ అతిథులుగా హాజరైన వారికి శాలువతో ఆర్గనైజర్లు సన్మానించారు. క్రీడాకారులకు టీ షర్ట్స్, టోపీలు పంపిణీ చేశారు. ఎండలు తీవ్రంగా ఉండటం వలన ఉదయం 6:30 నుండి 11 గంటల వరకు టీం జట్లకు టోర్నమెంట్ ఆడిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సమయాన్ని దృష్టిలో పెట్టుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్థాయి పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు తిరుమలేష్, కార్యదర్శి యాదగిరి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, నంచర్ల రమేష్ బాబు, హరి ప్రసాద్, జనార్ధన్ రెడ్డి, వేణు, హనుమంతరావు, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ జాంగిర్, దేశిడి రమేష్, మహమ్మద్ జావిద్, కాకులారం గణేష్, నవీన్, నేర్లకంటి నరేష్, మహేష్, వెంకటేష్, యాదగిరి, సురేష్, పీఈటీ మహమ్మద్ సాబేరు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు

- పేరూర్ రాజీవ్ కెనాల్ దగ్గర ఇసుక తవ్వడంతో బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉంది
- ఆర్టిఐ యాక్టివిటీస్ ఫోరం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మంగరాయి వెంకటేష్



మే 12,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం కన్మనూరు శివారు పెద్దవాగు నుండి నేషనల్ హైవే పేరిట అనుమతులు తీసుకొని రోజుకు వందల టిప్పర్ల ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.కౌకుంట్ల పేరూర్ దగ్గర రాజీవ్ కెనాల్ బ్రిడ్జి దగ్గర ఇసుక త్రవ్వకాలు చేపట్టడంతో బ్రిడ్జి కూలిపోయే పరిస్థితిలో ఉంది.రేకులంపల్లి గ్రామ ప్రజలు ఇసుక తవ్వితే భూగర్భ జలాలు అడుగంటుతాయని ఇసుక రవాణాను అడ్డుకునే ప్రయత్నం చేయాగా ఇసుక కాంట్రాక్టర్ బెదిరింపులకు పాల్పడుతున్నారు,ప్రధాన పత్రికలలో వార్త వచ్చిన ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు,పెద్ద వాగు పక్కనున్న రైతులు గోస పట్టించుకునే నాధుడే లేరని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయంచేస్తూ పేరూరు కెనాల్ కాలువ నీళ్లు వెళ్లే బ్రిడ్జి ప్రమాద స్థితిలో ఉంది.కావున కాపాడాలని కోరుతూ ఆర్టిఐ యాక్టివిటీసు ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ ఇసుక రవాణాను నిలిపివేయలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది.



# యూత్ కాంగ్రెస్ దేవరకద్ర నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్‌గా కుమ్మరి బుచ్చన్న నియామకం



- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బుచ్చన్న

మే 12,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి బుచ్చన్న ను దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా బుచ్చన్న మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు ఇచ్చినందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి,మధుసూదన్ రెడ్డి ని హైద్రాబాద్ లోని వారి నివాసం లో కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.అదే విధంగా దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులకు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మి కాంత్ రెడ్డి కి,గోపన్ పల్లి సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా బిజెపి నాయకుడు జొన్నాడ యాదయ్య జన్మదిన వేడుకలు



మొయినాబాద్ మున్సిపాలిటీ మే 12 (నగర నిజం)మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు జొన్నాడ యాదయ్య జన్మదినం సందర్భంగా హిమాయత్ నగర్ చౌరస్తాలో ఆయన జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అందరూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శాలువా బొకేతో సన్మానించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు వారు మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఆశీస్సులు మీపై ఎల్లప్పుడూ ఉండాలని అన్ని రంగాలలో అంచలంచుల గా ఎదగాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ మాజీ ఉపసర్పంచ్ శ్యామ్ రావు, బీఆర్ఎస్ హిమాయత్ నగర్ విలేజ్ అధ్యక్షుడు రాజుగౌడ్, తోల్ కట్ట బిజెపి నాయకుడు నాయకులు రామచంద్ర ముదిరాజ్ ,బిజెపి సీనియర్ నాయకులు తూర్పు సత్యనారాయణ రెడ్డి పాత్రికేయుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, బీఆర్ఎస్ నాయకులు విలేజ్ వైస్ ప్రెసిడెంట్ ఉరడి నరసింహా ముదిరాజ్ ,జమల్ పూరి రాజేందర్, మహమ్మద్ హైమద్ పాషా, జన్మదిన వేడుకలో తదితరులు పాల్గొన్నారు .

## కలకల్ గ్రామంలోని బంగారమ్మ ఆలయంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉప అధ్యక్షులు తూముకుంట ఆంక్షరెడ్డి జన్మదిన వేడుకలు.



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ :తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉప అధ్యక్షులు తూముకుంట ఆంక్షరెడ్డి జన్మదిన సందర్భంగా కలకల్ గ్రామంలోని బంగారమ్మ ఆలయంలో వారి పేరుపై పూజలు అర్చన లు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ తుమ్మల రాజు వి గోపాల్ , కు ప్రభాకర్ గౌడ్ యువజన కాంగ్రెస్ మండలం ఉపాధ్యక్షులు యాదగిరి గజ్వేల్ యోజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యెషం నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు







ఎల్బీనగర్ /నగరనిజం: ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ జన్మదిన శు భాకాంక్షలు చింతలకుంటలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం పటాకులతో, ఫ్లెక్సీలతో అలంకరించబడింది. కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై రవీందర్ గౌడ్‌ను సన్మానించారు. కేక్ కట్ చేసి పూలమాలలతో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు. నాయకత్వ లక్షణాలతో కూడిన రవీందర్ గౌడ్ మరింత ముందుకెళ్లాలని, బీజేపీ బలపడేలా కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, కృషి ప్రసంసనీయమని నేతలు పేర్కొన్నారు. వృద్ధులు, యువతతోపాటు మహిళలు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మీయతతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెక్కిడి ప్రభాకర్ రెడ్డి, నీలా అంజన్ కుమార్ గౌడ్,నాయిని శ్రీకాంత్ రెడ్డి,నక్క రాజేష్ గౌడ్, చిట్టుప్రోలు రవి కుమార్ , అరుణ్ జోగి, గంగాపురం రామాంజనేయులు గౌడ్, కాటం క్రాంతి గౌడ్, కొత్త మనోజ్ గౌడ్, కాకర్ల చైతన్య గౌడ్, నాయకులు ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# వెంకమ్మగూడ. గ్రామంలో సబ్ చౌక ధర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి మే 12 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, గుండాల గుండాల సాములయ్య, మరియు రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ హాజరై నూతన చౌక ధర దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహా యాదవ్, నందిగామ మాజీ ఎంపీటీసీలు దేపల్లె కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, చేగుర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం, పసుల బుచ్చయ్య, ఆవుల శివశంకర్, వెంకమ్మగూడ మాజీ వార్డు సభ్యులు గుండాల శోభారాణి వేణుగోపాల్, చేగుర్ మాజీ వార్డు సభ్యులు ఏం భాస్కర్ గౌడ్, ఎం యాదగిరి గౌడ్, వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం అంజన్ గౌడ్, బి సతీష్ గౌడ్, గుండాల వేణుగోపాల్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, గుండాల అనిల్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, గుండాల మల్లేష్, బి శ్రీనివాస్ గౌడ్, ఇటికల శ్రీనివాస్, వడ్డే శ్రీను, బుయ్యాల శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## వెంకమ్మ గూడ గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు చిర్ర నరసింహ కుటుంబంతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి మే 12 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిర్ర నరసింహ ఆధ్వర్యంలో సన్న రేషన్ బియ్యం లబ్ధిదారుడి చిర్ర నరసింహ ఇంటికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినీత వీరేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల సాములయ్య, గుండాల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులతో వెళ్లి లబ్ధిదారుడుతో కలిసి వారి ఇంట్లో భోజనం చేశారు. సన్నబియ్యం బువ్వ ఎలా ఉందమ్మా..! అని లబ్ధిదారులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడిగి తెలుసుకున్నారు.సన్న బియ్యం పంపిణీతో డీలర్ శ్రీనివాస్ గౌడ్ దగ్గరకు వెళ్లి సంతోషంగా సన్న బియ్యం తెచ్చుకొని వండుకొని తింటున్నామని లబ్ధిదారులు అన్నారు.డీలర్లు శ్రీనివాస్ గౌడ్ సన్న బియ్యం కదా అని లబ్ధిదారులకు తూకంలో మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, చేగుర్ సింగిల్ విండో డైరెక్టర్ సిఎటి మాల్ రెడ్డి, నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, బుగ్గ శ్రావణ్ , బుగ్గ సాలయ్య, గుండాల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, బి సతీష్ గౌడ్, ఎం యాదగిరి గౌడ్, ఎం భాస్కర్ గౌడ్, పెబ్బే శ్రీశైలం, పెబ్బే రవితేజ,వడ్డే శ్రీను, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, రాజశేఖర్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, వడ్డే కృష్ణ, బి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జా నుంచి కాపాడాలి

### - కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన తోలుకట్ట గ్రామస్థులు



మొయినాబాద్, మే 12(నగర నిజం):మండలంలోని తోలుకట్ట గ్రామంలో ప్రభుత్వ భూములను కబ్జా నుంచి కాపాడాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తోలుకట్ట గ్రామానికి చెందిన మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని తోలుకట్ట గ్రామంలోని సర్వే నంబర్ 107లో 12 ఎకరాల 16 గుంటల లావాణి పట్టాగా రికార్డుల్లో ఉంది. అందులో సబ్ నంబర్ 107-అ విస్తీర్ణం 4 ఎకరాల 39 గుంటల భూమి మహబూబ్ అనే వ్యక్తిపై ఉందని. ఇట్టి భూమిని 2003-04 నాడు 107-అ విస్తీర్ణం రెండు ఎకరాల భూమిని గైరాన్ సర్కారుగా కొట్టివేయబడినది. అటు పిదప 107-ఆ విస్తీర్ణం రెండు ఎకరాల 39 గుంటల భూమి మాత్రమే మహబూబ్ పేరిట నేటి వరకు ఉందని తెలిపారు. ఇట్టి భూమిని 2001 లో ఆయన వారసులకు విక్రయించడం జరిగిందని చెప్పారు. అయితే ఈ భూమి పీఓటీ 1977 ప్రకారం ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోవాలి కానీ 107 అ విస్తీర్ణం రెండు ఎకరాల భూమిని మాత్రమే తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. 107-అ విస్తీర్ణం రెండు ఎకరాల 39 గుంటల భూమిని మహబూబ్ అనే వ్యక్తికి ఇప్పటికి ఆయనకే అప్పజెప్పారని ఆరోపించారు. మళ్లీ ఇదే భూమిని లావాణి భూమిగా పట్టాగా మార్చి మహ్మద్ జానిమియా పేరున విస్తీర్ణం 4 ఎకరాల 39 గుంటలు సర్వే నంబర్107-అ1 పూర్తిగా పట్టా చేసి నగరానికి చెందిన ఇతరులకు విక్రయించడం జరిగిందని ఆరోపించారు. ఈ సర్వే నంబర్ 107-అ లోని ప్రభుత్వ భూమిగా ఉండగా భవానీ డ్రీమ్ హెూమ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపనికి ఏ విధంగా అమ్మడం జరిగిందని ప్రశ్నించారు. పీఓటీ 1977 చట్టం ప్రకారం లావాణి భూమిగా వర్తించదా అని శివశంకర్ గౌడ్ ప్రశ్నించారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలిన చేసి పూర్తి వివరాలను సేకరించి ప్రభుత్వ భూమిని కాపాడాలని అధికారులను కోరుతున్నారు. అధికారులకు తాము అండగా ఉండి ప్రభుత్వ భూమి కబ్జాను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకు సంబందించిన పూర్తి పత్రాలను కలెక్టర్ కార్యాలయంలో అందజేయడం జరిగిందని శివశంకర్ద్ పేర్కొన్నారు. అదే విధంగా సర్వే నంబర్ 155 లోని ప్రభుత్వ భూమి 14 గుంటల భూమి కబ్జా చేసిన వారిపై గతంలో ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో శివశంకర్ గౌడ్, నర్సింహ, మల్లేష్, విక్రమ్, సురేందర్ రెడ్డి, యాదయ్య, వెంకటయ్య, నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

## తూప్రాన్ తాసిల్దార్ ను సన్మానించిన బిజెపి తూప్రాన్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్ తాజా మాజీ సర్పంచ్ కిష్టాపూర్.



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్: వివరాల్లోకి వెళితే తూప్రాన్ తాసిల్దార్ ను సన్మానించిన బిజెపి తూప్రాన్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్ తాజా మాజీ సర్పంచ్ కిష్టాపూర్. నాగులపల్లి కేశవ్ గారి రాంరెడ్డి వార్డ్ మెంబర్ కొండ సిద్ధి రాములు యాదవ్ బిజెపి మాజీ మండల అధ్యక్షుడు. బిజెపి విలేజి ప్రెసిడెంట్ వెంగలి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జంగం.వెంకటరత్నంను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే 12, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం రూరల్ మండల పరిధి లోని అరెంపుల్ల గ్రామానికి చెందిన జంగం.వెంకటరత్నం ఇటీవల పక్షవాతానికి గురై ఖమ్మం లోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా పి ఎస్ ఆర్ యూత్ నాయకులు ప్రభాస్ ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మందుల ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్,కుశులు పవన్ ఆసిఫ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



- **పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**

ఖమ్మం: మే 12, ( నగర నిజం ప్రతినిధి ): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయం నందు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీముభారక్ చెక్కులను రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భారత్ , పాకిస్తాన్ యుద్ధ భీకర పోరులో అమరులైన వారికి కొవ్వొత్తులతో అశ్రు నివాళులు



ఖమ్మం: మే 12, ( నగర నిజం ప్రతినిధి):ఖమ్మం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా , గోరంట్ల మండలం , కల్లితండాకు చెందిన మురళీ నాయక్ దేశం కోసం తన ప్రాణాలను అర్పించారు . అలాగే దేశ రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన ఎస్ ఐ. ఇంతియాజ్ లకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అశ్రు నివాళులు అర్పించారు . వారి త్యాగం దేశ ప్రజలకు గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటుందన్నారు . తెలంగాణా గోర్ బంజారా ఎంప్లాయెస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భూక్య లచ్చు నాయక్ , ధారావత్ రాములు నాయక్ భూక్య దేవా నాయక్ బాణోత్ హనుమంతు నాయక్ బాణోత్ బస్కి నాయక్ భూక్య రాంబాబు నాయక్ బాణోత్ బాలు నాయక్ భూక్య కెస్య నాయక్ బాణోత్ మల్సూర్ నాయక్ కెలోత్ నెహ్రు నాయక్ గుగులోత్ విక్రమ్ నాయక్ గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి జన్మదిన వేడుకలు











కొండపాక మండలం, మే ,12,(నగర నిజం): తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూముకుంట ఆకాంక్ష రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు అనాధలకు పండ్లు, బుక్స్, టిఫిన్స్, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపాక మండల్ అధ్యక్షులు వాసారి లింగారావు , కొండపాక మండల్ ఎంపీపీ అనసూయ కనకరాములు ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భట్ట పరశురాములు, డైరెక్టర్ వడ్లకొండ రాజు . కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల బాబు , ఉపాధ్యక్షులు మెరుగు ప్రభాస్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు త్రినేష్ ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రోల్ల రమేష్ ,గిరాయిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోర్ల స్వామి, మెరుగు రాజు, సిద్ధులు,హరీష్ ప్రవీణ్ గారు ఈ కార్యక్రమం చేయడం జరిగింది.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

- **మ్యాక్స్ ఐ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్, బాంబే క్లాత్ హౌస్ కామారెడ్డి వారి సౌజన్యంతో బిగ్ టివి ఆధ్వర్యంలో నిర్వాహణ**
- **గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం**





అక్బర్ పేట భూంపల్లి మండలం, మే, 12,(నగర నిజం): పోతారెడ్డిపేట గ్రామంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎన్ఆర్ఐ కన్వీనర్ మద్దుల గాల్ రెడ్డి, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ బిగ్ టివి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మ్యాక్స్ ఐ కేర్ మల్టీప్లెక్స్ హాస్పిటల్ మరియు బాంబే క్లాత్ హౌస్ కామారెడ్డి గారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో పేషెంట్లు వచ్చి వారి యొక్క కంటి సమస్యలను డాక్టర్లు చూపించుకోవడం జరిగిందని తెలిపారు. అవసరమైన పేషెంట్లకు కంటి అద్దాలు, ఐ డ్రాప్స్ తక్షణమే అందజేయడం జరిగిందని తెలిపారు. 12 మంది పేషెంట్లకు ఆపరేషన్ అవసరం పడుతుందని వారికి కామారెడ్డి లోని మ్యాక్స్ ఐ కేర్ మల్టీప్లెక్స్ హాస్పిటల్ లో సోమవారం నుండి శుక్రవారం వరకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు తెలిపారని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా మండలంలో మరిన్ని ఉచిత మెగా క్యాంపులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరీ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవర మైపాల్ యాదవ్, ఎర్రోళ్ల బాల్ నర్సు, మహమ్మద్ హైమద్,మ్యాదరి కిషోర్, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ మధు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేర్ పల్లి తరుణ్, పెద్ద ఎత్తున పేషెంట్లు పాల్గొన్నారు.

## చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్యతో యువవికాస్ పథకంలో వికలాంగుల రిజర్వేషన్ గురించి వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.నరసింహ చారి



మొయినాబాద్, మే 12(నగర నిజం): మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యని కలిసి రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చు రిజర్వేషన్ల ప్రకారం వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ,బీసీ, మరియు ఈ బీసీ, కార్పొరేషన్ లలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తెలంగాణ స్టేట్ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ ఫోన్ ద్వారా ఎమ్మెల్యే కాలే యాదయ్యతో మాట్లాడడం జరిగింది. ఎమ్మెల్యేకి మొయినాబాద్ మండలం మరియు మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో గల వికలాంగులలో రాజీవ్ యువ వికాసంలో రుణాల గురించి దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు తగిన ప్రాధాన్యత ఇస్తూ కచ్చితంగా రుణాలు పొందు విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నరసింహ చారి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా వికలాంగులకు ఈ యొక్క అవకాశాన్ని కల్పించి వారికి ఉపాధి పొందు విధంగా చేసి వారి యొక్క జీవన విధానాన్ని మెరుగుపరుస్తామని సమాజంలో సగౌరవంగా బ్రతుకుటకు ఆస్కారం ఉంటుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ ఏ. మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, ఎంపీడీవో సంధ్యారాణి మేడం, జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు ఎం. సురేష్, వికలాంగుల సభ్యులు ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, కే. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు

**• -హైవే-65 విస్తరణపై సమీక్ష సమావేశంలో - ఎంపీ రఘునందన్ రావు**



మెదక్ బ్యూరో/నగర నిజం సోమవారం, సంగారెడ్డి జిల్లా. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి 65 విస్తరణ పనులపై సమీక్ష సమావేశం జరగింది. ఈ సమావేశానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ... జాతీయ రహదారుల విస్తరణతో జిల్లా అభివృద్ధికి బాటలు పడతాయి అన్నారు. రోడ్ నుంచి పోతారెడ్డి పల్లి వరకు హైవే విస్తరణ పనుల్లో జాప్యం, భూసేకరణ సమస్యలు, విభిన్న శాఖల సమన్వయ లోపాలు వంటి అంశాలపై ఈ సమీక్షలో చర్చ నిర్వహించారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు పడతాయని, జిల్లా జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జాతీయ రహదారుల విస్తరణ ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ సమయం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సదుపాయం, సరైన సమాచార వ్యవస్థ ఉన్నట్లయితే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జాతీయ రహదారుల నిర్మాణంలో అవసరమైన మట్టిని చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల నుండి ఉచితంగా తీసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. పనుల్లో జరిగిన ఆలస్యంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, త్వరితగతిన రోడ్ విస్తరణ పనులను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, ఇంజినీర్లు, మెట్రో, విద్యుత్, అగ్నిమాపక, వాటర్ గ్రిడ్, పంచాయతీ రాజ్, రెవెన్యూ, మిషన్ భగీరథ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదిన వేడుకలు





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,12,(నగర నిజం): యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం గజ్వేల్ లో యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆంక్షరెడ్డి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు, ప్రభుత్వ దవాఖాన లో అరటి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం పీవీ నరసింహారావు బ్లెడ్ బ్యాంక్ లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి పుట్టిన రోజు ఒక పండుగ రోజు అని కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూతురు అంక్షరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు ఉడే%శీ% శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్, బైరం రమేష్, దయ్యాల యాదగిరి, అరుణ్, శ్రవణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, వెంకట్ , ప్రమోద్, జకీర్, క్రాంతి , కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి,కమరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి









కందుకూరు,మే 12(నగర నిజం) :మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల పరిధిలోని కొలనుగూడ గ్రామంలో సోమవారం వైభవంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి,కమరాతి దేవిల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామంలో బొనాల ఊరేగింపు కార్యామాని గ్రామస్తులు ఘనంగా నిర్వహిచి అమ్మవారికి,స్వామివార్లకు బొనాలు సమర్పించారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామి మరియు కమరాతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులమధ్య ఆధ్యాత్మిక శాంతిని పంచుకున్నారు. అనంతరం మహోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈవిధమైన సంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను,సాంస్కృతిక విలువలను గ్రామాల్లో నిలుపుతాయని ఆమె అన్నారు. దేవాలయాలకు గ్రామాలు పట్టుకొమ్మలన్నారు గ్రామాల్లో చాలామంది ప్రజలు ఆయా దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు,పునస్కారాలు,భజనలు,వీధి నాటకాలు ప్రదర్శిస్తూ ప్రజల దృష్టిని సాంస్కృతిక వైభవపేతంలోకి మళ్లించేందుకు కృషి చేస్తూ ఉంటారని సబితా రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో దేవి దేవత విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో, కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరు చైతన్యవంతులై గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాలు,పరిడవిళ్లే విధంగా దేవి, దేవతలకు నిత్య పూజలు,ధూప దీప నైవేద్యాలతో పాటు భక్తి భావన పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఉదయం వేళ ప్రతిరోజు దేవాలయాలకు వెళ్లి పూజలు చేసి ఒక అరగంట పాటు దేవాలయ ప్రాంగణంలో కూర్చునే అలవాటు చేసుకుని మనసులను ప్రశాంతంగా నిలుపుకోవాలని ఆమె సూచించారు. చిన్న పిల్లలకు చదువులతో పాటు క్రీడారంగంతో పాటు భక్తిని సైతం అలవాటు పడే విధంగా తల్లిదండ్రుల పాత్ర కీలకంగా మారుతుందని,చిన్ననాటి నుండి వారి మనసులను దైవచింతనలలో పాల్గొనేటట్లు చేస్తే వారు పెద్దయ్యాక ఎలాంటి దురవాట్లుకు బానిసలు కాకుండా దైవభక్తి పట్ల మొగ్గు చూపుతారని ఆమె సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు మన మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతి మున్సిపాలిటీలో,గ్రామాల్లో,మండలాలలో, పల్లెల్లో,వీధి వీధినా జరగాలని, జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్,స్థానిక మాజీ సర్పంచ్ గీతేశ్వరి గణేష్,బీరప్ప,మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,సీనియర్ నాయకులు లక్ష్మీనర్సింహ రెడ్డి,కాకి దశరథ,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాస్కు బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డైరెక్టర్ పొట్టి ఆనంద్,దేవీలాల్ నాయక్,సామ మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,మస్కు మహేష్,గణేష్ గౌడ్,శంకరి తిరుపతయ్య,రవీందర్ ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# జె. ఎల్స్ మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రకారం నెలకు రూ.42 వేల జీతం చెల్లించాలి

- **మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరి చెయ్యాలి.**
- **12 నెలల జీతాలు చెల్లించాలి.**
- **స్కూల్ టీచర్స్ పి.జి.టి., టి.జి.టి., హెచ్.ఎస్., పి.ఇ.టి. లైబ్రేరియన్లకు మైనారిటీ గురుకులంతో సమానంగా జీతాలు చెల్లించాలి**
- **పార్ట్ టైం ఉద్యోగి అకాల మరణం చెందితే వారి కుటుంబానికి రూ.10,00,000/-లు ఎక్స్గ్రేషియా చెలించాలి.**
- **తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల పార్ట్ టైం ఉద్యోగుల సంఘం**



హైదరాబాద్ మే 12 (నగరనిజం న్యూస్ )జె. ఎల్స్ మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రకారం నెలకు రూ.42 వేల జీతం చెల్లించాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరి చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల పార్ట్ టైం ఉద్యోగుల సంఘం రాష్ట్రా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం బిసి భవన్ లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షులు , రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ను కలిసి వినతి పత్ర సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల ఎస్సీ గురుకులు నందు పనిచేస్తున్న బోధనసిబ్బంది పురుషులు మరియు మహిళలు అందరూ కలిసి 4000 మంది పనిచేస్తున్నాము. అందులో పురుషులు దరిదాపుగా 2000 మంది బోధన సిబ్బంది పని చేస్తున్నాము. డి. ఎల్, జే. ఎల్, పి.జి.టి., టి. జి. టి., లైబ్రేరియన్, స్టాఫ్ నర్స్ లము అందరం కలిసి పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కష్టపడి వారి యొక్క భవిష్యత్తును గురించి నిరంతరం విద్యా బోధన చేస్తున్నాము. అదేవిధంగా రెగ్యులర్ ఉపాధ్యాయుల సిబ్బందితో పాటు సమానంగా అన్ని విధుల నిర్వర్తిస్తున్నాము అనగా నైట్ స్టడీ అవర్స్, హాలిడే డ్యూటీ, నైట్ స్టే, హౌస్ మాస్టర్ గా విధుల నిర్వర్తిస్తున్నాము. క్లాస్ టీచర్ ఎగ్జామ్స్, సక్సేడ్ ఎగ్జామ్స్, యూనిట్ టెస్టు, గ్రాండ్ టెస్టు, ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ ఈ రకంగా విదులు నిర్వర్తిస్తున్నాము. విద్యార్థులు యొక్క రిజల్ట్స్ 100% తీసుకు వస్తున్నాము. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాము. కానీ మిగతా గురుకులంతో పోలిస్తే మాకు ఇచ్చే జీతాలు కూడా అతి తక్కువగా ఉన్నాయి. ఈ విధంగా ఇచ్చే జీతాలు పోయిన సంవత్సరం నుండి నెల నెలలకు బదులుగా నాలుగు నెలలు, మూడు నెలలకు ఒక్కోసారి ఇస్తున్నారు. ఈ విధంగా ఇవ్వడం వలన మా యొక్క కుటుంబాలను పోషించుకోవడం చాలా భారంగా మారింది. ఇంటి కిరాయి, పిల్లల స్కూల్ ఫీజులు ఆసుపత్రి ఖర్చులు భారంగా ఉన్నాయి. కావున మాకు జీతాలు మైనార్టీ గురుకులాలతో పాటు సమానంగా ఇవ్వాలని పోయిన ప్రభుత్వం కు మేము ఎన్నోసార్లు వినతి పత్రం ఇచ్చాము, కానీ మమ్మల్ని పట్టించుకోలేదు. కాబట్టి ఎలక్షన్స్కు ముందు మేము అందరము కలిసి గాంధీభవన్కి వెళ్లి ప్రస్తుత ఐటీ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి మా యొక్క వినతి పత్రం సమర్పించినాము. మరియు గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు మాకు ఆరోజు గాంధీభవన్లో మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీకు న్యాయం చేస్తాము, మినిమం టైమ్స్ స్కేల్ ఇస్తాము, 12 నెలల జీతం ఇస్తాము మరియు అదేవిధంగా జాబ్ సెక్యూరిటీ ఇస్తాము, జే ఎల్ సి కి 42 వేల జీతం చెల్లిస్తామని వారు మాట ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో పెడతామని మాట ఇచ్చారు. కానీ కరెక్ట్ గా పోయిన సంవత్సరం మే నెలలో మాకు కొత్త సెక్రటరీ అలుగు వర్షిని గారు రావడము జరిగినది. ప్రస్తుతం కూడా ఈమనే మాకు సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ ఈ సంవత్సరము 27 మార్చి 2025 నాడు జీవో నెంబర్ 1274 తీసుకువచ్చి గర్ల్స్ స్కూల్ నందు పురుష బోధన సిబ్బంది ఉండరాదు అని సర్కులర్ పెట్టి మమ్మల్ని రాష్ట్రవ్యాప్తంగా తొలగించినది. కావున మా యొక్క కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయి మరియు అదేవిధంగా ఎం.జె.పి. బీసీ గురుకుల, టి.టి. డబ్ల్యూ. ఆర్. ఈ.ఐ.ఎస్ గిరిజన గురుకుల నందు పురుషుల బోధన సిబ్బంది యధావిధిగా కొనసాగిస్తున్నారు. కానీ కేవలం ఈ ఎస్సీ గురుకులంలో మాత్రమే పనిచేస్తున్నటువంటి పురుష సిబ్బందిని మాత్రమే సెక్రటరీ అలుగు వర్షిని కావాలని ఆమె తొలగించడం జరిగింది. కాబట్టి మేము గత పది పన్నెండు సంవత్సరాలుగా రాత్రి పగలు పిల్లల భవిష్యత్తు కోసం మేము పనిచేయుచున్నాము. కావున మా యందు దయ ఉంచి మా ఉద్యోగాలు మాకిప్పించి మా కుటుంబాలను ఆదుకోగలరని మనవి. అదేవిధంగా ఎస్ సీ గురుకులాల నందు హిందీ పండిత్ టీచర్ ఒక్కరే హిందీ బోధిస్తున్నారు. కావున ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఏ మరియు బి సెక్షన్స్ బోధించడం ఒక్కరివల్ల సాధ్యపడడం లేదు. కాబట్టి మరి విద్యార్థులకు కూడా ఆ హిందీ సబ్జెక్టు టీచర్ ఒక్కరు ఉండడం వల్ల న్యాయంజరగడం లేదు. కావున హింది సబ్జెక్టు కూడా ఇద్దరూ హిందీ పండితులు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇంతకుముందు కూడా హిందీ పండితులు ఇద్దరు ఉన్నారు. కానీ ఈ సంవత్సరము

# పోగొట్టుకున్న 11 సెల్ ఫోన్లు అప్పగింత. తూప్రాన్ సిఐ రంగాకృష్ణ



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్ :మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 11 సెల్ ఫోన్ లను %జజు×=% అనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వాటిని పట్టుకొని తిరిగి అట్టి ఫోన్లు కోల్పోయిన యజమానులకు తూప్రాన్ సిఐ రంగా కృష్ణ ఆధ్వర్యంలో అందించడం జరిగింది ఈ ఫోన్ లను రికవరీ చేయడంలో కీలకపాత్ర వహించిన క్రైమ్ టీం కృష్ణ మరియు దుర్గేష్ లను సిఐ అభినందించడం జరిగింది..



# బాధిత కుటుంబాలకు పరామర్శించిన సోలిపేట సతీష్ రెడ్డి





అక్బర్ పేట భూంపల్లి మండలం, మే , 12,(నగర నిజం): చిట్టాపూర్ గ్రామంలో బోడీకే విఠల్ చనిపోయిన విషయం, గంగాళ్ళ పర్శరాములు చనిపోయిన విషయం తెలుసుకుని,వారి కుటుంబాలను పరామర్శించి , ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు బరోసా ఇచ్చిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి. ఈ వారితో పాటు జిల్లా నాయకులు ర్యాకం శ్రీరాములు మరియు మంతూరి శ్రీనివాస్,జబ్బురు పర్శరములు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గాంధీ హాస్పిటల్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం




హైదరాబాద్ మే 12 (నగరనిజం న్యూస్ )హైల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, పిల్లర్ మాత ఫౌండేషన్, పోస్టినా ఫౌండేషన్, ఈరోజు జనహిత సేవా ట్రస్ట్ సంయుక్త ఆద్వర్యం లో లో గాంధీ హాస్పిటల్ ఆవరణలో గాది భువనేశ్వర్ 5వ వర్ధంతి సందర్భంగా గాది రత్నకుమారి కుటుంబము హైల్ టాటామని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో చారిటీ సభ్యులందరూ కలిసి రత్నకుమారి కుటుంబ సభ్యులు, జగదాంబ,సావిత్రి ప్రేమలత, జోస్ఫిన్, లత, లావణ్య, కవిత, కొండలరావు,వినయ్ కుమార్, ఫౌండర్, చైర్ పర్సన్ డాక్టర్ కాకుమాను జ్యోతి అందరము కలిసి గాంధీ హాస్పిటల్ నందు 500 మందికి లంచ్ ప్రొవైడ్ చేయడం జరిగినది.

# అంత్యక్రియలకు వెస్సో ఆర్ధిక సహాయం




పశ్చిమగోదావరి మే 12 (నగరనిజం న్యూస్ )పశ్చిమగోదావరి మార్టేరు పట్టణములో ఒక చిన్న కుటీరం లో అద్దెకు ఒంటరిగా నివసించే చెంబోలు కామాక్షి(57) ప్రభుత్వ పెన్షన్ మాత్రమే ఆధారంగా జీవిస్తున్నారు. ఆరోగ్యం బాగుండని 80 సంవత్సరాల వృద్ధురాలై ఉండి మంచం పట్టిన ఆమె తల్లి కర్రి వరలక్ష్మి కూడా కూతురు సహాయంతో కూతురుతో కలిసి నివసిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం తల్లి శివైక్యం చెంది ఏమీ పాలుపోని స్థితిలో ఉన్న కామాక్షి కి బంధువులు సమయానికి ఆసరాగా ఉండి, ఖనన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు పూర్తి చేయడానికి కామాక్షికి ఆర్థిక సహాయం చేయమని వారు వెస్సో ట్రస్ట్ ను కోరారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాత కొచెర్ల సూర్య భాస్కరరావు గారి సహకారంతో కామాక్షికి రూ.10,000/-లు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అంత్యక్రియలు వంటి పుణ్య కార్యానికి ఆర్థిక సహాయం చేస్తోన్న గౌరవ దాత కొచ్చెర్ల సూర్య భాస్కరరావు గారికి తమ ట్రస్ట్ తరఫున ధన్యవాదములు తెలిపారు.

# సరస్వతి శిశు మందిర్‌కు దారేది....?

- దర్జాగా సరస్వతీ శిశు మందిర్ స్కూల్ రోడ్డు కబ్జా
- కలెక్టర్, రెవెన్యూ అధికారులు ఆదేశాలు బేఖాతర్
- కబ్జా వ్యవహారంపై పార్టీలకు అతీతంగా ఏకమైన స్థానికులు
- కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సుమన్ రావుకు ఫిర్యాదు చేసిన స్థానికులు









రాజేంద్రనగర్, మే 12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ రోడ్డు ఆక్రమణకు గురైంది. దీంతో పార్టీలకు అతీతంగా ఏకమైన స్థానికులు శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ సిబ్బందికి అండగా నిలిచారు.శంషాబాద్ కు చెందిన ఆర్యవైశ్య సంఘం నేతలు స్కూల్ రోడ్డును ఆక్రమించుకున్నారని స్కూల్ సిబ్బందితో పాటు స్థానిక నేతలు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆర్యవైశ్య సంఘం నేతలు స్కూల్ రోడ్డును కబ్జా చేసి ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మించారని శ్రీ సరస్వతి విద్యాపీఠం - ప్రాంత కార్యదర్శి ముక్కాల సీతారాములు , శ్రీ సరస్వతి విద్యాపీఠం భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి శ్రీ విరివింటి రవీంద్ర శర్మ , శ్రీ సరస్వతీ శిశు మందిర్ శంషాబాద్ సమితి అధ్యక్షులు శ్రీ చింతల హనుమంతరావు,ప్రబంధకారిణి అధ్యక్షులు శ్రీ తర్లపల్లి మురళీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సౌభాగ్యవతి తో పాటు కొత్త శ్రీనివాస్ గుప్త, వర్కల బాలరాజ్, స్థానిక మాజీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్, సీనియర్ కాంగ్రెస్ నేతకార్యకర్తలు కళ్లెం నరసింహ గౌడ్, కిరణ్ యాదవ్,బీజేపీ సీనియర్ నేతలు కొనమొల్ల దేవేందర్, వంశీ యాదవ్, బీఆర్ఎస్ నేత రాఘవేందర్ రెనేతలుస్థానిక నేతలు ఆవుల శ్రవణ్ కుమార్, దూడల శ్యామ్ గౌడ్,శ్యామ్ రావు, పట్వారి చెన్నయ్య తదితర నేతలు సోమవారం నాడు శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు ను కలిసి ఫిర్యాదు చేశారు. గడిచిన 30 ఏళ్లుగా శంషాబాద్ లోని ఓల్డ్ పోలీస్ స్టేషన్ వెనకాల శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో పాఠశాలను నడపడం జరుగుతుందన్నారు. స్కూలుకు వెళ్లేందుకు ఉపయోగిస్తున్న 550 గజాల స్థలాన్ని విద్యార్థుల సౌకర్యార్థం రోడ్డు కోసం మంజూరు చేస్తూ 1996 లోనే అప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని వారు కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నుండి ఈ రోడ్డు స్కూల్ ఆధీనంలోనే ఉన్నట్లు వారు వివరించారు. అయితే విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో దాతలు సాయంతో అదరపు తరగతి గదులు నిర్మించాలని తలపెట్టినట్లు వారు కమీషనర్ సుమన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ తరుణంలో ఉన్నట్లుండి శంషాబాద్ కు చెందిన ఆర్యవైశ్య సంఘం నేతలు రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకొని ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మించారని వారు కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. ఆర్యవైశ్య సంఘం నేతలు రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకొని ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మించడంతో విద్యార్థులు రాకపోకలకు దారులు మూసుకుపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ సుమన్ రావు కు విజ్ఞప్తి చేశారు.

- పరిశీలించి చర్యలు తీసుకుంటాం - కమీషనర్ సుమన్ రావు

శంషాబాద్ లోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ స్కూల్ కు సంబంధించిన రోడ్డు స్థలాన్ని ఆక్రమించిన వ్యవహారంపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు వారికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్థలాన్ని ఆక్రమించుకున్న ఆర్యవైశ్య సంఘం నేతలు అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు సమర్పించాలని ఆయన ఆదేశించారు. రికార్డులు పరిశీలించాక చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.




# పెంజర్ల గ్రామంలో వైభవంగా అనంత పద్మనాభ స్వామి కళ్యాణ మహోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన మాజీ జడ్పీటీసీ లు శ్యామ్ సుందర్ రెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





షాద్నగర్ ప్రతినిధి మే 12 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల స్వయంభు గా వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో సోమ వారం దేవాలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. దేవాలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. వేద పండితుల అంగరంగ వైభవంగా అనంత పద్మనాభ స్వామి కళ్యాణ మహోత్సవంముఖ్య అతిథిగా పాల్గొన మాజీ జడ్పీటీసీ లు శ్యామ్ సుందర్ రెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల స్వయంభు గా వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో సోమ వారం దేవాలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. దేవాలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. వేద పండితుల వేద పండితుల మంత్రోచ్ఛరణ మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల మాజీ సర్పంచ్ వసుంధర రెడ్డి, గ్రామ పెద్దలు సిద్ధార్థ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంబటి ప్రభాకర్ ఆలయ కమిటీ మెంబర్లు దామోదర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ కుమ్మరి రమేష్, పాముల రమేష్, నాయకులు ఎరోళ్ల జగన్, లింగారం సురేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేగుర్ గ్రామంలో మల్లారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు -సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,



షాద్ నగర్ ప్రతినిధి మే 12 నగర నిజం నందిగామ మండలం చేగూరు రెడ్డి కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత,మల్లారెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందారన్న సమాచారం తెలిసిన ఎమ్మెల్యే సోమవారం హుటాహుటిన చేగూరు రెడ్డి కాలనీకి చేరుకొని మల్లారెడ్డి భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి సేవలను కొనియాడుతూ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్, పసుల బుచ్చయ్య, ఎలికట్ట కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటాచారి, సాములయ్య,మంకాల శ్రీశైలం, పబ్బే నరేందర్, మాజీ వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, శ్రీశైలం, రవితేజ,ధరూర్ సతీష్ పటేల్, గుండాల వేణు, ఆవుల శివ తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండలానికి నోచుకోని పోలీస్ స్టేషన్..

- చౌడాపూర్ నూతన మండల కేంద్రంగా ఏప్రిల్ 2021నా ఏర్పాటు..
- ఐదు సంవత్సరాలు కావస్తున్నా ఏర్పాటు చేయని పోలీస్ స్టేషన్..
- పోలీస్ స్టేషన్ ప్రారంభమెప్పుడో..?
- బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాస్..




చౌడాపూర్ మండల ప్రతినిధి మే 12(నగర నిజం):చౌడాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటంచినప్పుడు చౌడాపూర్ గ్రామంతో పాటు ఆయా గ్రామపంచాయతీల ప్రజలకు సంతోషంతో పాటు అంతులేని దిమగా మారింది.కలను నెరవేర్చిన నేతలు కార్యాలయాల ఏర్పాటులో హడావిడిగా తహసీల్దార్ కార్యాలయాన్ని, వ్యవసాయ, విద్యాధికారి,గత కొన్ని నెలల క్రితం ఎంపీడీఓ, కార్యాలయన్ని ప్రారంభించి.. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీస్ స్టేషన్ను మాత్రం విస్మరించారు.చౌడపూర్ గ్రామంతోపాటుగా పరిసర గ్రామాల కోరిక మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 24వ తేది 2021న 14 రెవె న్యూ గ్రామాలతో చౌడాపూర్ గ్రామాన్ని మండల కేంద్రం చేసి రెవెన్యూ మండలం ఏర్పాటుకు గెజిట్ విడుదల చేసింది.అనంతరం జూన్ 11న తహసీల్దార్ కార్యాలయం మండల విద్యాధికారి కార్యాలయాన్ని ప్రారంభించారు.చౌడాపూర్ పోలీస్ స్టేషన్కు ఎంపిక చేసిన కార్యాలయానికి గ్రామపంచాయతీ కార్యాలయన్ని చేశారు.గత కొన్ని నెలల్లో ప్రారంభించిన ఎంపీడీఓ కార్యాలయంలో పూర్తిస్థాయిలో లేని అధికాలు మండలం ఏర్పటై ఐదు సంవత్సరలు కావస్తున్నా ఇంత వరకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయలేదు.ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క అధికారి డిప్యుటేషన్ పై వచ్చిన వారే తప్పా పూర్తిస్థాయిలో నియమింపబడని పరిస్థితి నెలకొంది.తహసీల్దార్,ఎంపీడీఓ,తదితర కార్యాలయల ప్రారంభంలో చూపిన ఉత్సాహన్ని పోలీస్ స్టేషన్ ఏర్పాటులో ఎందుకు చూపడం లేదని ప్రజలు నాయకుల తీరుపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.క్షేత్రస్థాయిలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉపయోగకరంగా ఉన్న కార్యాలయ భవనాన్ని మార్పు చేసి గ్రామపంచాయతీకి కేటాయించారు.గ్రామ పంచాయతీల తీర్మానంతో పాటుగా జిల్లా పాలనాధికారుల నివేదికను రాష్ట్ర పోలీసు శాఖకు పంపించినప్పిటికీ అక్కడి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు అందకపోవడంతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు ఇప్పట్లో అయ్యేనా అని మండల ప్రజలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే శాంతి భద్రతలు పూర్తిస్థాయిలో కాపాడవచ్చని మండల ప్రజలు అన్నారు.



# పోలీస్ స్టేషన్ ప్రారంభమెప్పుడో..?

- బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్..

చౌడపూర్ మండలాన్ని నూతనంగా ఏర్పాటు చేశారు.కానీ ఇప్పటి వరకు చౌడాపూర్ మండల కేంద్రానికి నోచుకోని పోలీస్ స్టేషన్ అని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు.ప్రజలకు సంబంధించిన పోలీస్ స్టేషన్ ఇప్పటి వరుకు ఏర్పాటు చేయలేదుకానీ ప్రజలను తాగుబోతులుగా మార్చేందుకు వైన్స్ దుకాణాలను మంజూరు చేశారు.మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాదాలు కూడా కొంత వరకు తగ్గుతాయని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వన్ని కోరారు.

## భారత్ సైనికులకు శక్తినీ ప్రసాదించు దేవుడా..





చౌడాపూర్ మండల ప్రతినిధి మే 13(నగర నిజం ):మండల కేంద్రంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత సైనికులకు శక్తినీ ప్రసాదించిన ఆయురారోగ్యాలతో ఉండాలని భారత్ సైనికులకు కొండంత అండ ఇవ్వాలని ఆ పరమశివునికి ప్రత్యేక పూజలు చేసి కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బంధయ్య,బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాస్,రాజశేఖర్,స్థానిక మాజీ సర్పంచ్ శివకుమార్,ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ఆయా రాజకీయ పార్టీల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

- మంత్రి దృష్టికి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సమస్యలు
- వివరించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహార్ రెడ్డి







నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 12: వికారాబాద్ జిల్లాలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ పర్యటించారు.ఈ సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మంత్రితో మర్యాదపూర్వకంగా కలిసి తాండూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై మాట్లాడడం జరిగింది ..బషీరాబాద్ మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అఫ్ గ్రేడ్ అవ్వడం, అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బషీరాబాద్ మండలంలోని నవల్గా గ్రామంలో లేదా ఇతర గ్రామంలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లడం జరిగింది.తాండూర్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రికి ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వైద్య సేవలకు ప్రజలు వస్తుండటంతో వారి అవసరాలనుదృష్టిలో ఉంచుకొని రెండు నూతన అంబులెన్స్లను మంజూరు చేయాలని, అదే విధంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోనే పెద్ద హాస్పిటల్ అయిన తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఇన్సెంటివ్ కేర్ యూనిట్ను(ఐసియు)ఏర్పాటు చేయడంతో పాటు, అదనంగా నాలుగు డయాలసిస్ బెడ్స్, హాస్పిటల్ కు ఆధునాతన పరికరాలు అందించే ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని, అలాగే పెద్దేముల్ మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ఆరోగ్య శాఖ మంత్రి దామెదర్ రాజనర్సింహకి ఎమ్మెల్యే బుయ్యని మనోహార్ రెడ్డి వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందిస్తూ ఐసీయూ, అదనపు డయాలసిస్ బెడ్స్ తక్షణమే అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని సంబంధిత హెల్త్ సెక్రటరీ అజయ్ కుమార్ ను ఆదేశిస్తూ, త్వరలోనే అన్ని సమస్యలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మనోహార్ రెడ్డికి మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహార్ రెడ్డి ఆరోగ్య వైద్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- అధికారులకు సూచించిన కలెక్టర్ ఆదర్శ సురభి



వనపర్తి జిల్లా: నగర నిజం మే 12 వనపర్తి జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 66 ఫిర్యాదులు వచ్చాయి.పజావాణి కార్యక్రమంలో పి డి ఆర్ డి ఏ ఉమాదేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదువుకొని ఉన్నంత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

- పదవ తరగతి -ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందించి ఘనంగా సన్మానించిన
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



వనపర్తి జిల్లా : నగర నిజం మే-12: జిల్లాలోని పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలలలో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పిల్లలు చిన్న వయసు నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అందు కోసం తమ శాయశక్తుల కృషి చేయాలని సూచించారు. అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని తెలిపారు. పిల్లలు సంస్కారాని పెంపొందించుకుని జీవితంలో చక్కటి స్థానంలో స్థిరపడాలని ఆయన కోరారు. అనంతరం ఇంటర్మీడియట్, పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన సాయి శరణ్య, శ్రీ చరణ్,భార్గవి,అమూల్యశ్రీ, లను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,మారోజు తిరుపతయ్య, యాదగిరి, గౌరవాధ్యక్షులు, బైరోజు చంద్ర శేఖర్, సూర్యనారాయణ,మాజీ కౌన్సిలర్, బ్రహ్మచారి, డా.బి.శ్యాం సుందర్,అరవింద్,ప్రకాష్, రామ్మోహన్, శ్రీనివాసాచారి, శ్రీశైలం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి కలెక్టర్

- ప్రజావాణిలో ( 74 ) దరఖాస్తుల స్వీకరణ
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో నగర నిజం, 12 మే,-2025ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో లిఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజలనుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజావాణిలో భూ సమస్యలు-23పింఛన్లు- 04, ఇందిరమ్మ ఇండ్లు-09 ఉపాధి ఉద్యోగాల కొరకు-01 ఇతర సమస్యలు -37 మొత్తం 74 దరఖాస్తులు వచ్చాయని అట్టి వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని.. ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి.. క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణ చేసి వివిధ సమస్య ల పైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

- కలెక్టర్
- నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు
- ఎస్సీ కాలనీ నీటి సమస్యపై సత్వర పరిష్కారానికి చర్యలు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/ నగర నిజం:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం చిలిపి చేడ్ మండలంలోని భూభారతి రెవెన్యూ సదస్సు గౌతపూర్ గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు. ఎస్సీ కాలనీ నీటి సమస్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద చిల్పి చేడ్ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని 16 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 13 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు.హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. దరిపల్లి సంతోష వికలాంగురాలు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తనకు అవకాశం కల్పించాలని కలెక్టర్కు విన్నవించారు. అర్హత మేరకు చర్యలు చేపడతామని చెప్పారు. ఎస్సీ కాలనీలో నీటి సమస్యపై కలెక్టర్ స్పందిస్తూ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ సహదేవ్, కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి, డిప్యూటీ తాసిల్దార్ సింధుజ సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అంటే ప్రజలకు నమ్మకం పెరిగే విధంగా ఉండాలి పనిచేసే చోట ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి

- 29 మంది కానిస్టేబుళ్లలకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పీ





వనపర్తిజిల్లా : నగర నిజం మే-12: వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న 29 మందికానిస్టేబుళ్లకు సోమవారం నాడు రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మీరు కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం అధికారుల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు ప్రజలకు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి కానిస్టేబుళ్ళ మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి గారికి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక ,సంఘ్ వ్యతిరేక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాదారణం అని అన్నారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సూపరింటెంట్, ఇంతియాజ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## వైద్య వృత్తిలో నర్సుల పాత్ర అత్యంత గొప్పది

- అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ



మహేశ్వరం మే 12 (నగరనిజం) :వైద్య వృత్తిలో రోగులకు సేవలు అందించడంలో నర్సుల పాత్ర ఎంతో గొప్పదని అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని భగవతిపురంలో శ్రీ మాధవన్ జి హాస్పిటల్ లో అంతర్జాతీయ సర్వీస్ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ మాధవన్ రాజ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాలలో భారత సైన్యానికి వెయ్యి పడకలు సిద్ధంగా ఉంటాయని వారు తెలియజేశారు. సైన్యానికి సేవలందించడానికి నర్సులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో అవేర్ నర్సింగ్ కాలేజీ అపోలో నర్సింగ్ కాలేజీలు మాత్రమే దేశంలో అత్యున్నత సేవలు అందించాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవేర్ శ్రీ మాధవన్ జీ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ రోడ్డు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి -రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

- రోడ్డు కబ్జా వ్యవహారంపై స్కూల్ సిబ్బందితో కలిసి మున్సిపల్ కమీషనర్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు నరేందర్, సంజయ్ యాదవ్





రాజేంద్రనగర్, మే 12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వద్ద శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు వెళ్లే రోడ్డును ఆక్రమించుకున్న వారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ డిమాండ్ చేశారు. విద్యాలయాలయానికి వెళ్లే రోడ్డును ఆక్రమించుకోవడం దారుణం అన్నారు. మరోవైపు కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని




కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ పట్టణ అధ్యక్షుడు పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ పోలీస్ స్టేషన్ వద్ద శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు సంబంధించిన రోడ్డును ఆర్యవైశ్య సంఘం నేతలు ఆక్రమించుకోవడం పట్ల పీసీసీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ తోపాటు శంషాబాద్ కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఏ ఒక్కరికీ లేదన్నారు. గడిచిన 30 ఏళ్లకు పైగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు ఈ రోడ్డును రాకపోకల కోసం వినియోగిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా రెవెన్యూ రికార్డుల ప్రకారం అప్పటి కలెక్టర్ తో పాటు రెవెన్యూ అధికారులు సైతం 550 గజాల స్థలంతో కూడిన రోడ్డును శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు వర్తిస్తుందని ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మర్చిపోరాదని నరేందర్, సంజయ్ యాదవ్ గుర్తు చేశారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగి పాఠశాల రోడ్డును ఆక్రమించుకున్న వారిపై మున్సిపల్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు ఆక్రమణదారులపై చర్యలు తీసుకునే వరకు తాము శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటామని నరేందర్, సంజయ్ యాదవ్ భరోసా ఇచ్చారు. రోడ్డు ఆక్రమణ విషయాన్ని అవసరమైతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.

# గౌరెల్లి గుట్టలో వివేర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్





అబ్దుల్లాపూర్మెట్ / నగర నిజం: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం గౌరెల్లి గ్రామంలో గౌరెల్లి గుట్ట శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా హయత్ నగర్ వివేరా హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసిపి, అదనపు డీసీపీ, నాగోల్ సీఐ, పోలీసు అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, వివేరా హాస్పిటల్ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివేరా హాస్పటల్ చైర్మన్ ఎం.ఉపేందర్ గౌడ్, మేనేజింగ్ డైరెక్టర్స్ నాగబాబు, శ్రీకాంత్, డైరెక్టర్ ధర్మ, సీఈఓ మానస గౌడ్, ఆర్ఎంఓ డాక్టర్ కీర్తి, జనరల్ మేనేజర్ నక్క రంజిత్ గౌడ్, మాట్లాడుతూ ..... గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు చేరేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ తరహా శిబిరాల ద్వారా గ్రామస్తులు ఆరోగ్యపరంగా సజాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. హాస్పటల్ తరపున భవిష్యత్తులో ఇంకా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.





రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని గౌరెల్లి గుట్ట శ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా స్వామివారిని దర్శించుకున్న హైదరాబాద్ మలక్ పేట్ ప్రాంతానికి చెందిన అల్లంకి వీరేశలింగం, రాజ్యలక్ష్మి, మహేష్, లావణ్య దంపతులు, కుటుంబ సభ్యులు.

రంగారెడ్డి/ నగర నిజం...

# గౌరెల్లిగుట్ట శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి 7వ వార్షికోత్సవ వేడుకలు

## గౌరెల్లి గుట్ట లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహణ

అబ్దుల్లాపూర్మేట్ / నగర నిజం: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మేట్ మండలంలోని గౌరెల్లి గ్రామంలో ఉన్న గౌరెల్లి గుట్టలో 7వ వార్షికోత్సవ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో జరిగే ఈ మహోత్సవానికి ఈ ఏడాది కూడా వేలాదిగా భక్తులు వివిధ గ్రామాల పట్టణాల నుంచి తరలివచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం విద్యుద్దీపాలు, పుష్పాలతో అద్భుతంగా అలంకరించబడింది. ఉదయం నుంచి సుప్రభాత సేవ, హోమాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు, అన్నదాతలు ఏర్పాటు చేశారు.ఈ మహోత్సవానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ కొత్త అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, టూరిజం మాజీ చైర్మన్,ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ ధనరాజ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్, మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ సంతోషం, శాంతి, సంపద కలగాలని వారు ఆకాంక్షించారు. సనాతన హిందూ ధర్మం వ్యాప్తికి ఇలాంటి కార్యక్రమాలు అవశ్యకమని పేర్కొన్నారు.దేవాలయ కమిటీ అధ్యక్షులు నెల్లూరి రాజు, వైస్ చైర్మన్ చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు నీరుడు రాజు ముదిరాజ్, చెట్టి గారి రాజేష్ గౌడ్, గ్యార దివ్య దాస్ తదితరులు మాట్లాడుతూ... భక్తుల సహకారంతో ఈ కళ్యాణ మహోత్సవం మరింత వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న దాతలు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకల్లో ఎల్బీనగర్ డిసిపి సిహెచ్. ప్రవీణ్ కుమార్,అడిషనల్ డీఎస్పీ కోటేశ్వరరావు, నాగోల్ సీఐ సూర్య నాయక్, ఎస్సైలు , అర్చకులు, ప్రధాన అర్చకులు, భక్తుల సౌకర్యార్థం ఆలయం పరిసరాల్లో శుభ్రత చర్యలు చేపట్టగా, ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ విభాగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. స్వామివారి దర్శనం పొందిన భక్తులు తమ కుటుంబ సుఖసంతోషాలు కోసం స్వామివారిని వేడుకున్నారు. అదేవిధంగా హయత్ నగర్ వివేర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంపును నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ అంజయ్యకు గుండెపోటు

- ప్రస్తుతం హెచ్ఎంటీవీ లో జర్నలిస్టుగా కొనసాగుతున్న అంజయ్య
- ఇటీవల చారుదాం యాత్రకు వెళ్లి అనారోగ్యానికి గురైన అంజయ్య
- అంజయ్య త్వరగా కోలుకోవాలని టీయూడబ్ల్యూజే నేతల ఆకాంక్ష



రాజేంద్రనగర్, మే 12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే నేత బచ్చు అంజయ్య గుండెపోటుకు గురయ్యారు. గుండెపోటుకు గురైన అంజయ్య ప్రస్తుతం బంజారాహిల్స్ లోని టి ఎక్స్ హాస్పిటల్లో కోరుకుంటున్నారు. మరోవైపు గుండెపోటుకు గురైన జర్నలిస్ట్ అంజయ్య త్వరగా కోలుకోవాలని రంగారెడ్డి జిల్లాకు చెందిన జర్నలిస్టు ఆకాంక్షించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే నేత బచ్చు అంజయ్య ప్రస్తుతం హెచ్ఎంటీవీ లో సీనియర్ జర్నలిస్టుగా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల చారుదాం యాత్రకు వెళ్లిన అంజయ్య తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఈ మేరకు చారుదాం యాత్ర సందర్భంగా ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్ కు చేరుకున్న అంజయ్య బంజారాహిల్స్ లోని టిఎక్స్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అయితే వైద్య పరీక్షల అనంతరం హార్ట్ లో 3 బ్లాకులు ఉన్నట్లుగా వైద్యులు గుర్తించారు. ఈ మేరకు ఒక స్టంట్ వేసిన వైద్యులు... త్వరలోనే మరో రెండు స్టాంట్లు వేయాలని సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జర్నలిస్ట్ అంజయ్య ఆసుపత్రిలో కోలుకుంటున్నారు.

**అంజయ్య త్వరగా కోలుకోవాలన్న జర్నలిస్టులు**

గుండెపోటుకు గురైన సీనియర్ జర్నలిస్ట్ బచ్చు అంజయ్య త్వరగా కోలుకోవాలని రంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు ఆకాంక్షించారు. జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా కొనసాగుతున్న అంజయ్య హఠాత్తుగా గుండెపోటుకు గురి కావడం పట్ల టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా, ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, టియుడబ్ల్యు జే రాష్ట్ర దాడుల నివారణ కమిటీ సభ్యుడు ఏ భీమయ్య, రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు బొడ్డు మనోహర్,మహమ్మద్ మహమూద్ అలీ, మిద్దెల భుజంగరెడ్డి ప్రభాకర్ రెడ్డి, చిక్కిరి వెంకటేష్, బుడిగల బాబురావు, కోట్ల చంద్రకాంత్,సూర్య కిరణ్, ప్రేమ్ రాజ్,మహమ్మద్ నిజాం, వర్కల చందు,నరసింహ యాదవ్, మంచర్ల నర్సింగ్ రావు,మన్నె మధు కిరణ్, శ్రీకాంత్, నరసింహ తదితర జర్నలిస్టులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దేవుడి ఆశీర్వాదంతో అంజయ్య త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# విద్యుత్ అంతరాయంతో ఇబ్బంది పడ్డ ప్రజలు

## గతంలోను స్థానికులే సమస్యను పరిష్కరించుకున్న వైనం
## అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదంటున్న స్థానికులు



మహేశ్వరం మే 12 (నగరనిజం) :విద్యుత్ చార్జీలు చెల్లించకపోతే ముక్కు పిండి వసూలు చేసే అధికారులు సమస్యలు వస్తే ఎందుకు స్పందించట్లేదని విద్యుత్ అధికారులపై తీవ్ర స్థాయిలో పులిమామిడి ప్రజలు మండిపడుతున్నారు. కందుకూర్ డివిజన్ పులిమామిడి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో చిన్నపాటి వర్షానికే విద్యుత్ అంతరయం ఏర్పడింది విద్యుత్ అంతరాయం ఏర్పడి చంటి పిల్లల తో నిత్యం నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి 10 గంటలకు పోయిన విద్యుత్ సరఫరా ఉదయం అయినా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలోను ఎన్నోసార్లు ఇలాంటి సమస్య ఎదురైతే గ్రామస్తులమే కలిసి సమస్యను పరిష్కరించుకున్నామని ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అధికారులకు చరవాణిలో ఫిర్యాదు చేసిన అర్ధరాత్రి పూట ఏమి చేయలేక చేతులెత్తిసారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్నపాటి వర్షానికే ఈ విధంగా ఉంటే వర్షాకాలంలో పరిస్థితి ఏంటోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రంతా విద్యుత్ సరఫరా లేకపోవడంతో బిక్కుబిక్కుమంటూ చంటి పిల్లలతో దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు స్పందించి నాణ్యమైన విద్యుత్ ను అందించాలని ప్రజలు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.



**చిన్నపాటి వర్షానికే విద్యుత్ అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాము చంటిపిల్లలు ఉక్కపోతకు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి విద్యుత్ అధికారులు ఒక నెల బిల్లు చెల్లించకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామంటూ హెచ్చరిస్తారు. మరి సమస్యలు వస్తే ఎందుకు స్పందించట్లేదు గ్రామంలో రాత్రి 10 గంటలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది అధికారులకు ఫిర్యాదు చేసిన ఏమీ చేయలేమని చేతులెత్తేశారు.**

ప్రశాంత్ విద్యుత్ వినియోగదారుడు, పులిమామిడి































# గౌరెల్లిగుట్ట శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహ్మా స్వామి 7వ వార్షికోత్సవ వేడుకలు

## గౌరెల్లి గుట్ట లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహణ

అబ్దుల్లాపూర్మేట్ / నగర నిజం: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మేట్ మండలంలోని గౌరెల్లి గ్రామంలో ఉన్న గౌరెల్లి గుట్టలో 7వ వార్షికోత్సవ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో జరిగే ఈ మహోత్సవానికి ఈ ఏడాది కూడా వేలాదిగా భక్తులు వివిధ గ్రామాల పట్టణాల నుంచి తరలివచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం విద్యుద్దీపాలు, పుష్పాలతో అద్భుతంగా అలంకరించబడింది. ఉదయం నుంచి సుప్రభాత సేవ, హోమాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు, అన్నదాతలు ఏర్పాటు చేశారు.ఈ మహోత్సవానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మాజీ జడ్పీటిసి బింగి దేవదాస్ గౌడ్, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ కొత్త అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, టూరిజం మాజీ చైర్మన్,ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ ధనరాజ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్, మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ సంతోషం, శాంతి, సంపద కలగాలని వారు ఆకాంక్షించారు. సనాతన హిందూ ధర్మం వ్యాప్తికి ఇలాంటి కార్యక్రమాలు అవశ్యకమని పేర్కొన్నారు.దేవాలయ కమిటీ అధ్యక్షులు నెల్లూరి రాజు, వైస్ చైర్మన్ చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు నీరుడు రాజు ముదిరాజ్, చెట్టి గారి రాజేష్ గౌడ్, గ్యార దివ్య దాస్ తదితరులు మాట్లాడుతూ... భక్తుల సహకారంతో ఈ కళ్యాణ మహోత్సవం మరింత వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న దాతలు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకల్లో ఎల్బీనగర్ డిసిపి సిహెచ్. ప్రవీణ్ కుమార్,అడిషనల్ డీఎస్పీ కోటేశ్వరరావు, నాగోల్ సీఐ సూర్య నాయక్, ఎస్సైలు , అర్చకులు, ప్రధాన అర్చకులు, భక్తుల సౌకర్యార్థం ఆలయం పరిసరాల్లో శుభ్రత చర్యలు చేపట్టగా, ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ విభాగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. స్వామివారి దర్శనం పొందిన భక్తులు తమ కుటుంబ సుఖసంతోషాలు కోసం స్వామివారిని వేడుకున్నారు. అదేవిధంగా హయత్ నగర్ వివేర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంపును నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE